1st Year Happy Work Anniversary.

షణ్ముఖ

RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు

తెలుగు దినపత్రిక

Good for Health

Best for Readers

THE POWER OF RK PEN

సంపుటి : 2 సంచిక : 152 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ బుధవారం 16 ఏప్రిల్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 152 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Wednesday 16 April 2025 PAGES : 8 PRICE : 3/-


## మూడు మతాల్లో చిచ్చుకు జగన్ కుట్రలు

**తిరుపతి గోశాల, వక్ఫ్‌బిల్లు, పాస్టర్ ప్రవీణ్ మరణంపై దుష్ప్రచారం**

**జగన్‌కు ఇతర మత విశ్వాసాలపై ఎంతమాత్రం గౌరవం లేదు**

**తిరుమల వెళ్లి డిక్లరేషన్ ఇవ్వను.. సంతకం చేయను అంటే ఎలా?**

**పవన్ కల్యాణ్ సతీమణి అన్నా లెజినోవా డిక్లరేషన్ ఇవ్వలేదా?**

**అన్ని మత విశ్వాసాల్నీ గౌరవించడం అంటే అదీ..**

**వైకాపా అధినేతపై చంద్రబాబు ధ్వజం**

**అధికారుల అవినీతిని సహించేది లేదని స్పష్టీకరణ**



**(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 15)**

ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో కుల, మత, ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందేందుకు వైకాపా అధ్యక్షుడు జగన్ కుట్రలు చేస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు మండిపడ్డారు. 'అబద్ధాలు ప్రచారం చేస్తూ ప్రజల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నారు. తన రాజకీయ ప్రయోజనాల కోసం మూడు మతాల్నీ వాడుకుంటున్నారు. తిరుపతిలోని గోశాలలో గోవులు చనిపోయాయంటూ తితిదే మాజీ ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డితో దుష్ప్రచారం చేయించి హిందువుల్ని రెచ్చగొట్టాలని చూస్తున్నారు. వక్ఫ్ బిల్లుపై అసత్యాలు ప్రచారం చేయిస్తున్నారు. పాస్టర్ ప్రవీణ్ రోడ్డు ప్రమాదంలో చనిపోయినట్లు రుజువైనా.. ఇంకా దాన్ని వివాదం చేయాలని చూస్తున్నారు. ఇదంతా కుట్రలో భాగమే. జగన్ నైజం అది. అన్ని మతాల్లో చిచ్చుపెట్టి చలి కాచుకోవాలని చూస్తున్నారు. ఇలాంటి కుట్రల్ని సమర్థంగా తిప్పికొట్టడంతోపాటు, ప్రజల్ని చైతన్యవంతుల్ని చేయాలి' అని ఆయన మంగళవారం మంత్రివర్గ సమావేశంలో పేర్కొన్నారు.'మనం అన్ని మత విశ్వాసాల్నీ గౌరవిస్తాం. జగన్ క్రిస్టియానిటీ తీసుకున్నారు. అది ఆయనిష్టం. తప్పు కాదు. కానీ, జగన్ తిరుమల వెళ్లినప్పుడు అక్కడి ఆచారాల్ని పాటించాలి కదా? డిక్లరేషన్ ఇవ్వను, సంతకం చేయను మిగతా 2లో

## ప్రభుత్వ కాలేజీల్లో చదివితే మార్కులు రావనే అపోహను మీరు చెరిపేశార...

**ఇటీవల ఇంటర్ రిజల్ట్స్ విడుదల**

**ప్రభుత్వ కాలేజీల్లో మెరుగైన ఫలితాలు**

**ఉండవల్లి నివాసంలో షైనింగ్ స్టార్స్-2025 కార్యక్రమం**

**52 మంది విద్యార్థులకు గోల్డ్ మెడల్స్, ల్యాప్ టాప్స్ బహూకరించిన లోకేశ్**

**(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 15)**



ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివి ఇంటర్మీడియట్‌లో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ ఘనంగా సత్కరించారు. ప్రభుత్వ కళాశాలల్లో చదివితే మంచి మార్కులు రావనే అపోహను తొలగించి, ప్రభుత్వ విద్య గౌరవాన్ని నిలిపారని ఆయన విద్యార్థులను ప్రశంసించారు. ఉండవల్లిలోని తన నివాసంలో 'షైనింగ్ స్టార్స్-2025' పేరిట ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో 52 మంది ప్రతిభావంతులైన విద్యార్థులను మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా వారికి బంగారు పతకాలు (గోల్డ్ మెడల్స్) అందించి, ల్యాప్‌టాప్‌లను బహూకరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, విద్యార్థుల విజయానందాన్ని పంచుకునేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని తెలిపారు. "మీరంతా విజేతలు, మీకు నా హ్యాట్సాఫ్. ప్రభుత్వ కాలేజీల్లో చదివిన వారికి మంచి మార్కులు రావనే ముద్రను చెరిపేశారు. మీ అందరితో ఇలా కూర్చోవడం నా అదృష్టం. మిమ్మల్ని చూసి చాలా గర్వపడుతున్నా" అంటూ ఆయన తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. పేదరికం కారణంగా ఏ విద్యార్థి చదువుకు దూరం కాకూడదనేదే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ విద్యాసంస్థలను తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని రద్దు చేశారని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని' పునరుద్ధరించడం వల్ల ఎంతో మంది పేద విద్యార్థులకు భారం తగ్గిందని మంత్రి గుర్తుచేశారు. తాను పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో కష్టపడి చదివానని, స్టాన్‌ఫోర్డ్‌లో ఎంబీఏ చేసి, ప్రపంచ బ్యాంకులో పనిచేశానని తన అనుభవాలను పంచుకున్నారు. మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఇంటర్ విద్యలో పాఠ్య, నోటు పుస్తకాల పంపిణీ, మధ్యాహ్న భోజనం పునరుద్ధరణ, ప్రిన్సిపాల్స్‌కు పదోన్నతులు వంటి అనేక సంస్కరణలు చేపట్టామని, చేయాల్సింది ఇంకా ఉందని తెలిపారు. జూన్ నాటికి విద్యాశాఖలో సంస్కరణలు పూర్తి చేసి, అభ్యాసన ఫలితాలపై (లెర్నింగ్ అవుట్‌కమ్స్) దృష్టి సారిస్తామని చెప్పారు. విద్యార్థులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ, వారిని చూసి అనేకమంది స్ఫూర్తి పొందాలని ఆకాంక్షించారు. "మీరంతా ఇప్పుడు ప్రభుత్వ విద్యకు బ్రాండ్ అంబాసిడర్లు. కష్టపడితే ఏదైనా సాధించవచ్చు. మిగతా 2లో

## ఏపీలో ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ కు కేబినెట్ ఆమోదం

**(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 15)**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సమావేశమైన రాష్ట్ర మంత్రిమండలి పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) వర్గీకరణకు సంబంధించిన ముసాయిదా ఆర్డినెన్స్‌కు కేబినెట్ ఆమోదం తెలిపింది. దీంతో పాటు రాజధాని అమరావతిలో కీలక నిర్మాణాలకు నిధులు, ఐటీ అభివృద్ధికి భూ కేటాయింపులు, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై కూడా మంత్రిమండలి నిర్ణయాలు తీసుకుంది. ఈ మేరకు మంత్రులు డోలా బాలవీరాంజనేయస్వామి, నిమ్మల రామానాయుడు, అనిత మీడియాకు వివరాలు తెలిపారు.

## ఆ ఎగుమతుల నిలిపివేతతో చైనా షాక్.. ఆందోళనలో అమెరికా

**(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ, ఏప్రిల్ 15)**

అమెరికా- చైనా ల మధ్య సుంకాల యుద్ధం కొనసాగుతోంది. చైనా ఉత్పత్తులపై టారిఫ్‌లను యూఎస్ 145 శాతానికి పెంచినట్లు ఇటీవల అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. అందుకు ప్రతిగా చైనా కూడా అమెరికా ఉత్పత్తులపై సుంకాలను 125 శాతానికి పెంచుతున్నట్లు ప్రకటించింది. అంతటితో ఆగకుండా తమ దేశంలో లభ్యమయ్యే అరుదైన ఖనిజాలు, కీలకమైన లోహాలు, అయస్కాంతాలను యూఎస్‌కు ఎగుమతి చేయడాన్ని ఆపేస్తున్నట్లు బీజింగ్ పేర్కొంది. ఈ ప్రకటనపై అమెరికా స్పందించింది. ఖనిజాల ఎగుమతి విషయంలో చైనా తీసుకున్న నిర్ణయం ఆందోళనకరంగా ఉందని ట్రంప్ ముఖ్య ఆర్థిక సలహాదారుల్లో ఒకరైన కెవిన్ హసెట్ పేర్కొన్నారు.

## అంతరిక్షంలోకి ఇలా వెళ్లి అలా రావడానికి అన్ని కోట్లా...!

**అంతరిక్షంలోకి వెళ్లొచ్చిన పాప్ సింగర్ కేటీ పెర్రీ**

**పెర్రీతో పాటు పలువురు మహిళా ప్రముఖులు కూడా స్పేస్ లోకి ఎంట్రీ**

**సీటు రిజర్వేషన్ ఫీజే రూ.1.25 కోట్లు!**



**(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ, ఏప్రిల్ 15)**

ప్రఖ్యాత అమెరికన్ పాప్ గాయని కేటీ పెర్రీ తన జీవితంలో ఒక అరుదైన ఘనతను సాధించారు. మరో ఐదుగురు మహిళలతో కలిసి ఆమె అంతరిక్షపు అంచు వరకు విజయవంతంగా ప్రయాణించి వచ్చారు. కేటీ పెర్రీతో పాటు ఈ సాహస యాత్రలో అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ కాబోయే భార్య లారెన్ శాంచెజ్, ప్రముఖ సీబీఎస్ వ్యాఖ్యాత గేల్ కింగ్, నాసా మాజీ రాకెట్ శాస్త్రవేత్త ఐషా బోవీ, శాస్త్రవేత్త అమండా గుయెన్, సినీ నిర్మాత కెరియాన్నె ఫ్లిన్ పాల్గొన్నారు. ఇది కేవలం 11 నిమిషాల రోదసి యాత్ర.

కాగా, బ్లూ ఆరిజిన్ ద్వారా అంతరిక్ష యాత్ర చేయాలనుకునే వారు ఆ సంస్థ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తుదారులకు కనీసం 18 ఏళ్లు నిండి ఉండాలి. అయితే, ఈ యాత్రకు టికెట్ ధర ఎంత అనేది బ్లూ ఆరిజిన్ అధికారికంగా ప్రకటించలేదు. రిజర్వేషన్ ప్రక్రియ ప్రారంభించడానికి 150,000 డాలర్లు (సుమారు రూ. 1.25 కోట్లు) డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందని మాత్రం సమాచారం. 2021లో జరిగిన తొలి యాత్రలో ఒక సీటును వేలం వేయగా, అది ఏకంగా రూ.240 కోట్లకు అమ్ముడైంది. అయితే, ఈ యాత్రకు అందరూ డబ్బు చెల్లించాల్సిన అవసరం లేదని తెలుస్తోంది. గతంలో 'స్టార్ ట్రెక్' మిగతా 2లో

## అమరావతి, గుంటూరు, విజయవాడ కలిపి మెగాసిటీ

**మంగళగిరి, తాడేపల్లి కూడా అందులో భాగమే**

**సీఎం చంద్రబాబు మాస్టర్ ప్లాన్**

**దీని కోసం అంతర్జాతీయ విమానాశ్రయం అవసరం**

**మరోసారి భూసమీకరణా, సేకరణా అనేది నిర్ణయించలేదు**

**రైతులు సమీకరణే కోరుకుంటున్నారు**

**పురపాలకశాఖ మంత్రి నారాయణ**



**(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 15)**

అమరావతి నిర్మాణానికి అవసరమైన గ్రావెల్ కోసం అనంతవరం వద్ద కొండలను పరిశీలిస్తున్న మంత్రి నారాయణ. చిత్రంలో అధికారులు

ఈనాడు డిజిటల్, అమరావతి - న్యూస్‌టుడే, తుళ్లూరు: భవిష్యత్తులో అమరావతి, గుంటూరు, మంగళగిరి, తాడేపల్లి, విజయవాడ అన్నీ కలిపి మెగాసిటీగా సీఎం చంద్రబాబు మాస్టర్ ప్లాన్ రూపొందించారని పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ వెల్లడించారు. మెగాసిటీకి ఒక అంతర్జాతీయ విమానాశ్రయం అవసరమన్నారు. మిగతా 2లో



## 'మన చంద్రన్న- అభివృద్ధి- సంక్షేమ విజనరీ' పుస్తకం ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు

**సచివాలయంలో పుస్తకావిష్కరణ**

**పాకెట్ సైజు పుస్తకాన్ని రూపొందించిన టీడీ జనార్దన్**

**చంద్రబాబు జీవిత విశేషాలతో పుస్తకం**

**(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 15)**

మన చంద్రన్న-అభివృద్ధి-సంక్షేమ విజనరీ' పుస్తకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ టీ.డీ జనార్దన్ రూపొందించిన ఈ పుస్తకాన్ని మంగళవారం నాడు సచివాలయంలో సీఎం ఆవిష్కరించారు. చంద్రబాబు బాల్యం, విద్యాభ్యాసం, యూనివర్సిటీలో విద్యార్థి నాయకుడిగా పోషించిన పాత్ర, రాజకీయ అరంగ్రేటం వంటి అంశాలు చిత్రాలతో కూడిన పుస్తకాన్ని రూపొందించారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా చేసిన సేవలను ఈ పుస్తకంలో ప్రస్తావించారు. మొదటిసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం, కేంద్ర ప్రభుత్వాల ఏర్పాటులో పోషించిన పాత్రను గురించి పొందుపరిచారు. అలిపిరిలో బాంబు ఘటన, వస్తున్నా మీకోసం పాదయాత్ర, ప్రజా పోరాటాలను గురించి వివరించారు. ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తీసుకొచ్చిన పబ్లిక్ పాలసీలు ఉమ్మడి ఏపీలో ఏ విధంగా ప్రభావం చూపించాయి, దేశంలో ఎటువంటి ముద్ర వేశాయో పుస్తకంలో వివరించారు. వ్యవసాయాభివృద్ధి, నదుల అనుసంధానం ఇలా 700 అంశాలతో పాకెట్ సైజ్ పుస్తకాన్ని రూపొందించారు.

## మొదటి పేజీ తరువాయి

# అమరావతి, గుంటూరు, విజయవాడ కలిపి మెగాసిటీ

దాని నిర్మాణానికి 5 వేల ఎకరాలు కావాలని, ఆ మేరకు భూమి పరిశీలించాలని చంద్రబాబు ఆదేశించినట్లు తెలిపారు. రాజధాని నిర్మాణ పనులకు కావాల్సిన గ్రావెల్ కోసం మంగళవారం అమరావతిలోని అనంతవరం గ్రామ కొండలను పరిశీలించిన అనంతరం నారాయణ మాట్లాడారు. 'రాజధాని అమరావతి కోసం మరోసారి సేకరించే భూమిని భూసేకరణ ద్వారా తీసుకోవాలా? భూసమీకరణ ద్వారా తీసుకోవాలా అనేది ఇంకా నిర్ణయించలేదు. భూసేకరణ ద్వారా 5 వేల ఎకరాలు తీసుకోవచ్చు. కాని సేకరణ ద్వారా భూములు తీసుకుంటే రైతులు నష్టపోతారని స్థానిక ఎమ్మెల్యేలు నా దృష్టికి తీసుకొచ్చారు.

భూసేకరణ ద్వారా భూములు తీసుకుంటే రిజిస్ట్రేషన్ ధర కంటే రెండున్నర రెట్లు మాత్రమే ఎక్కువ వస్తుంది. సమీకరణ ద్వారా అయితే రైతులకు ప్రయోజనం ఉంటుంది. అందుకే వారు అదే కోరుకుంటున్నారు. భూసమీకరణలో 5 వేల ఎకరాలు కావాలంటే.. సుమారు 30 వేల ఎకరాల్ని తీసుకోవాలి. దీనిలో రోడ్లు, రైతులకు రిటర్నబుల్ ప్లాట్లకు లేఅవుట్లు వేసి, డ్రెయిన్లు కట్టాల్సి ఉంటుంది' అని వివరించారు.

### హైదరాబాద్‌లో నిర్మించినప్పుడూ విమర్శించారు

'ముఖ్యమంత్రి చంద్రబాబు హైదరాబాద్‌లో విమానాశ్రయం నిర్మించినప్పుడు కూడా అంత భూమి ఎందుకని చాలామంది విమర్శించారు. కాని ఈ రోజు అది ఉత్తమ విమానాశ్రయాల్లో ఒకటి. చంద్రబాబు రాబోయే వందేళ్ల గురించి ఆలోచిస్తారు. విమానాశ్రయంతో పాటు అంతర్జాతీయ స్థాయిలో క్రీడానగరాన్ని నిర్మించాలనే ఆలోచనా ఉంది. దీనిని నిర్మిస్తే.. దేశవిదేశాల నుంచి క్రీడాకారులు, అభిమానులు వస్తారు. వారి వసతి కోసం హోటళ్లు ఏర్పాటవుతాయి. ఇలా ఆర్థిక కార్యాకలాపాలు అభివృద్ధి చెందుతాయి. నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుంది. దానిని దృష్టిలో పెట్టుకుని పనిచేస్తున్నాం' అని మంత్రి నారాయణ చెప్పారు.

### గ్రావెల్ కోసం 851 ఎకరాల కేటాయింపు

'అమరావతిలో నిర్మాణాలకు అవసరమైన గ్రావెల్, కంకర సరఫరా చేయటానికి గనులశాఖ 5 జిల్లాల్లో 851 ఎకరాలను సీఆర్‌డీఏకు కేటాయించింది. వీటిలో ఏలూరు జిల్లాలో 355, కృష్ణాలో 428, పల్నాడులో 28, గుంటూరులో 21, ఎన్టీఆర్ జిల్లాలో 18 ఎకరాలు ఉన్నాయి. రాజధాని గ్రామం అనంతవరంలోని కొండ ప్రాంతాన్ని 2014-19లోనే సీఆర్‌డీఏకు ఇచ్చారు. వాటిలో గ్రౌండ్ లెవల్ కంటే 6 నుంచి 8 మీటర్ల లోతు వరకు భూమిని తవ్వారు. ఆ ప్రాంతాన్ని మొత్తం డ్రోన్లతో సర్వే చేయిస్తాం. అధికారులతో చర్చించిన అనంతరం గోతులు పూడ్చుతాం. ఆ భూమిని కూడా ఏదో ఒక అవసరాలకు వినియోగించాలనే ఉద్దేశంతోనే అనంతవరం వచ్చా' అని తెలిపారు.

### ఏడాదిలో అధికారుల భవనాలు పూర్తి

'రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులు అపోహపడాల్సిన పనేం లేదు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రస్తుతం ఉన్న మాస్టర్ ప్లాన్‌తో మూడేళ్లలో అమరావతి నిర్మాణాన్ని పూర్తి చేస్తాం. అధికారుల కోసం నిర్మించిన ప్రభుత్వ భవనాలను ఏడాదిలోపు పూర్తి చేస్తాం. ఏడాదిన్నరలో అమరావతిలో సుమారు 360 కి.మీ. ట్రంక్ రోడ్లు నిర్మిస్తాం. రెండున్నరేళ్లలో రైతుల రిటర్నబుల్ ప్లాట్ల లేఅవుట్లలోని రోడ్లు, మూడేళ్లలో ఐకానిక్ టవర్లు నిర్మిస్తాం. ఇప్పటికే అమరావతి పునర్నిర్మాణానికి అవసరమైన 68 పనులకు సంబంధించి రూ.42,360 కోట్ల విలువైన టెండర్లు పూర్తి చేశాం. రాజధానిలో రూ.64,912 కోట్లతో మొత్తం 92 పనులు చేపడతాం' అని మంత్రి నారాయణ వివరించారు. 'గత వైకాపా ప్రభుత్వం రాజధానిని కట్టనప్పుడు 2014-19 వరకు ఇచ్చిన టెండర్లను రద్దు చేసినా బాగుండేది. వాటికి డబ్బులు చెల్లించకుండా అలాగే ఉంచడంతో న్యాయపరమైన సమస్యలు తలెత్తాయి. వాటిని పరిష్కరించడానికి 7, 8 నెలలు పట్టింది. మళ్లీ టెండర్లు పిలిచాం' అని చెప్పారు.

# అంతరిక్షంలోకి ఇలా వెళ్లి అలా రావడానికి అన్ని కోట్లా...!

నటుడు విలియం షాట్నర్, అమెరికన్ టీవీ వ్యాఖ్యాత మైఖేల్ స్ట్రాహన్ వంటి ప్రముఖులు బ్లూ ఆరిజిన్ 'అతిథులు'గా ఉచితంగానే ప్రయాణించారు. "ఇది కేవలం డబ్బుకు సంబంధించిన విషయం కాదు. మీరు ఎవరు, మీకున్న సామాజిక పలుకుబడి, సంస్థ లక్ష్యాలకు మీరు సరిపోతారా? అనే అంశాలపై ఆధారపడి ఉంటుంది" అని స్పేస్‌విఐపి అనే సంస్థ సహ వ్యవస్థాపకుడు రోమన్ చిపోరుఖా గతంలో పేర్కొన్నారు. తాజా కేటీ పెర్రీ యాత్రలో కూడా కొంతమంది ఉచితంగా ప్రయాణించారని, మరికొందరు రుసుము చెల్లించారని తెలిసింది. అయితే ఎవరు చెల్లించారు, ఎవరు ఉచితంగా వెళ్లారనే వివరాలను మాత్రం బ్లూ ఆరిజిన్ గోప్యంగా ఉంచింది.

# ప్రభుత్వ కాలేజీల్లో చదివితే మార్కులు రావనే అపోహను మీరు చెరిపేశార...

40 ఏళ్లలో ఎవరూ గెలవని మంగళగిరిలో నేను అనేక సవాళ్లను ఎదుర్కొని గెలిచాను. కష్టమైనా విద్యాశాఖను ఏరికోరి తీసుకున్నాను" అని అన్నారు. ఇంటర్ తర్వాత ఆసక్తి ఉన్న రంగాలను ఎంచుకోవాలని, కేవలం ఐటీ మాత్రమే కాకుండా సోలార్ ఎనర్జీ, బయో గ్యాస్ వంటి కొత్త రంగాల్లో అవకాశాలు అందిపుచ్చుకోవాలని సూచించారు. చిన్న చిన్న అపజయాలకు కుంగిపోకుండా లక్ష్య సాధనకు కృషి చేయాలని, ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. తల్లిదండ్రులు, గురువులను గౌరవించాలని, విలువలను ఎన్నడూ మర్చిపోవద్దని హితవు పలికారు.



# వక్ఫ్ చట్టంపై పాక్ వ్యాఖ్యలు.. దీటుగా బదులిచ్చిన భారత్



ఇంటర్నెట్ డెస్క్: వక్ఫ్ సవరణ చట్టంపై పాకిస్థాన్ ఇటీవల చేసిన వ్యాఖ్యలను భారత్ ఖండించింది. అవి నిరాధార, ప్రేరేపిత వ్యాఖ్యలని స్పష్టం చేసింది. భారత అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకునే అధికారం పాకిస్థాన్‌కు లేదని ఉద్ఘాటించింది."భారత పార్లమెంటు ఆమోదించిన వక్ఫ్ సవరణ బిల్లుపై పాకిస్థాన్ చేసిన ప్రేరేపిత, నిరాధార వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. భారత్ అంతర్గత వ్యవహారాలపై మాట్లాడటానికి మీకు ఎలాంటి అధికారం లేదు. మైనార్టీలకు రక్షణ కల్పించే విషయంలో ఇతరులకు బోధించే బదులు పాక్ తన అధ్వాన్న రికార్డును చూసుకోండి" అని భారత విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.వక్ఫ్ సవరణ చట్టంపై పాకిస్థాన్ విదేశాంగ అధికార ప్రతినిధి షఫ్‌కత్ అలీ ఖాన్ మాట్లాడుతూ.. ఓ వర్గం సంబంధిత ఆస్తుల నుంచి వారిని దూరం చేయడానికే ఈ చట్టాన్ని భారత్ తీసుకువచ్చిందన్నారు. అది మైనార్టీలను కించపరచడమేనని ఆయన చెప్పినట్లు పాక్ మీడియా వెల్లడించింది. తాజాగా వీటిపైనే భారత్ దీటుగా స్పందించింది.

# మూడు మతాల్లో చిచ్చుకు జగన్ కుట్రలు

అంటే అది భక్తుల మనోభావాల్ని దెబ్బతీయడం కాదా?' అని సీఎం మండిపడ్డారు. 'ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సతీమణి అన్నా లెజినోవా తిరుమల వెళ్లి అక్కడి ఆచారాన్ని గౌరవిస్తూ డిక్లరేషన్ ఇచ్చారు. తల నీలాలూ సమర్పించారు. అన్న ప్రసాదానికి విరాళమిచ్చారు. అన్ని మత విశ్వాసాల్నీ గౌరవించడం అంటే అదీ' అని సీఎం పేర్కొన్నారు. 'వేంకటేశ్వరస్వామిని మా ఇంటి దైవంగా పూజిస్తాం. అయినా నేను చర్చిలకో, మసీదులకో వెళ్లినప్పుడు అక్కడివారు చెప్పే పద్ధతుల్ని, ఆచారాల్ని తప్పక పాటిస్తాను. అది ధర్మం. మరి జగన్ ఎందుకు తన మతాన్ని దాచుకునే ప్రయత్నం చేస్తారు? తిరుమల వెళితే డిక్లరేషన్‌పై సంతకం పెట్టరు. భార్యతో కలసి ఆలయానికి వెళ్లరు. మరి అదేం ధర్మమో?' అని ఆయన దుయ్యబట్టారు.

### అధికారుల అవినీతిని ఉపేక్షించొద్దు

మంత్రులకు శాఖలపై పూర్తి పట్టుండాలని, అధికారులెవరైనా అవినీతికి పాల్పడుతుంటే నియంత్రించాల్సిన బాధ్యత వారిదేనని సీఎం స్పష్టంచేశారు. 'ఇటీవల కొందరు అధికారుల అవినీతి వ్యవహారాలు తరచూ చర్చనీయాంశమవుతున్నాయి. ఇది ఎంతమాత్రం ఉపేక్షించతగ్గది కాదు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. మంత్రులు సీరియస్‌గా వ్యవహరించాలి. అలాగని ముందూ వెనుకా చూడకుండా దూకుడుగా వెళ్లమని కాదు. దేనికైనా ఒక పద్ధతి ఉంటుంది. మీ పరిధిలోని అధికారులెవరైనా తప్పు చేస్తుంటే పద్ధతి మార్చుకోవాలని అప్రమత్తం చేయండి. అప్పటికీ వినకపోతే చర్యలు తీసుకుందాం. అవసరమైతే సస్పెండ్ చేద్దాం' అని మంత్రులకు సీఎం సూచించారు.

### రెవెన్యూశాఖ ప్రక్షాళన ఎలాగో అర్థం కావడం లేదు

ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులు, అర్జీల్లో ఎక్కువ రెవెన్యూశాఖవే ఉంటున్నాయని సీఎం పేర్కొన్నారు. దాన్ని ఎలా ప్రక్షాళించాలో అర్థంకావడం లేదని, ఎంత ప్రయత్నించినా మైలేజి రావడం లేదని ఆయన వ్యాఖ్యానించారు. 'రెవెన్యూ సమస్యలపై దృష్టి పెట్టాలి. రెవెన్యూ వివాదాల్లో, భూసమస్యల్లో పోలీసుల జోక్యంపైనా ఫిర్యాదులు వస్తున్నాయి. అలా జరగకుండా చూడండి. గత ప్రభుత్వ హయాంలో పోలీసుల్ని ప్రయోగించి కొన్ని రెవెన్యూ వివాదాల్ని సెటిల్ చేయించేందుకు ప్రయత్నించారు. వాటిపై ఇప్పుడు ఫిర్యాదులు వస్తున్నాయి' అని సీఎం పేర్కొన్నారు.

### నిర్మాణాలపై మంత్రులతో కమిటీ

రాజధాని అమరావతిలో శాసనసభ, హైకోర్టు, సచివాలయం టవర్ల నిర్మాణం, మౌలిక వసతుల అభివృద్ధి మూడేళ్లలో పూర్తి చేయాల్సిందేనని సీఎం స్పష్టంచేశారు. ఇవన్నీ పూర్తి చేసే ఎన్నికలకు వెళతామని ఆయన పేర్కొన్నారు. కొత్తగా నిర్మించే అసెంబ్లీ భవనంలో ఇంటర్నల్ లేఅవుట్స్ వసతులు ఎలా ఉండాలి? అందరికీ ఆమోదయోగ్యంగా, సౌకర్యంగా ఉండేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలన్న అంశంపై సలహాలు, సూచనలు ఇచ్చేందుకు శాసనసభాపతి అయ్యన్నపాత్రుడి ఆధ్వర్యంలో మంత్రులు పి.నారాయణ, కేశవ్, లోకేశ్, మనోహర్‌లతో కమిటీని వేస్తున్నట్టు ప్రకటించారు.

### వెలిగొండ కాంట్రాక్టర్‌ను మార్చడంపై వివరణ కోరండి

గత వైకాపా ప్రభుత్వ హయాంలో వెలిగొండ ప్రాజెక్టు కాంట్రాక్టరును నిబంధనలు పాటించకుండా అర్ధంతరంగా మార్చడంపై.. బాధ్యులైన అధికారుల వివరణ కోరాలని సీఎం ఆదేశించారు. 'ఇష్టం వచ్చినట్టు చేస్తామంటే ఎలా? బాధ్యులైన అధికారులకు మెమో జారీ చేయండి. ఇంక్రిమెంట్‌లోనూ కోత పెడదాం' అని తెలిపారు.

### ప్రాజెక్టులు తేవడమే కాదు.. ఫాలోఅప్ ఉండాలి

రాష్ట్రానికి ప్రాజెక్టులు తేవడంతో సరిపోదని, అవి ఆచరణలోకి వచ్చేలా ఫాలోఅప్ కూడా ఉండాలని మంత్రి లోకేశ్‌ను ఉద్దేశించి సీఎం పేర్కొన్నారు. ఎన్ని ప్రాజెక్టులు వచ్చాయో, వాటిలో ఎంతమందికి ఉద్యోగాలిచ్చారో రెండు నెలలకు ఒకసారి తనకు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.

### ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు

ఈ నెల 20న ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదినోత్సవం సందర్భంగా మంత్రివర్గ సహచరులు ఆయనకు ముందస్తుగా శుభాకాంక్షలు తెలిపారు. వారికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

### 3 పార్టీల నేతలతోనూ కలవండి..

ఇన్‌ఛార్జి మంత్రులు జిల్లాలకు వెళ్లినప్పుడు తెదేపా, జనసేన, భాజపా నేతలతో ఉమ్మడి సమావేశాలు విస్తృతంగా నిర్వహించాలని సీఎం సూచించారు. క్షేత్రస్థాయి నుంచి మూడు పార్టీల నాయకులు ఎలాంటి పొరపొచ్చాలు లేకుండా, కలసికట్టుగా పనిచేసేలా చూడాల్సిన బాధ్యత ఇన్‌ఛార్జి మంత్రులదేనని స్పష్టంచేశారు. ఆ నాయకులు మంత్రుల దృష్టికి తెచ్చిన సమస్యల్లో సాధ్యమైనవన్నీ పరిష్కరించాలని సూచించారు. మంత్రులు జిల్లాలకు వెళ్లినప్పుడు జీఎస్‌డీపీ, ఇతర అభివృద్ధి సూచీలపై సమీక్షించాలని, ప్రభుత్వ విధానాల్ని ప్రజల్లోకి తీసుకెళ్లి వారిలో సానుకూల స్పందన వచ్చేలా బాధ్యత తీసుకోవాలని తెలిపారు. పీఎం-సూర్యఘర్ పథకం అమల్లో వేగం పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనకాపల్లి జిల్లాలో బాణసంచా తయారీ కేంద్రంలో జరిగిన పేలుడు దుర్ఘటనలో ఎవరి తప్పిదమైనా ఉన్నట్టు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు.

### వక్ఫ్ బిల్లుపై పూటకో రకంగా వైకాపా

'వైకాపాకు మరో పనే లేదు. పదేపదే అవాస్తవాలు ప్రచారం చేస్తూ ప్రజల్ని నమ్మించడం ఆ పార్టీ ఏకైక ఎజెండా. ఆ పార్టీకి ఎందులోనూ చిత్తశుద్ధి లేదు. వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై వాళ్లు లోక్‌సభలో ఒకలా, రాజ్యసభలో మరోలా వ్యవహరించారు. ఇప్పుడు మనమేదో ముస్లింలకు వ్యతిరేకమన్నట్లుగా బురద జల్లేందుకు కోర్టుకు వెళ్లారు' అని మండిపడ్డారు. వైకాపా కుట్రల్ని తిప్పికొట్టడంలో మంత్రులు కీలకంగా వ్యవహరించాలని చంద్రబాబు సూచించారు. 'వైకాపాలా పూటకో రకంగా వ్యవహరించడం మన వైఖరి కాదు' అని పేర్కొన్నారు. 30 సంవత్సరాలుగా నెలకొన్న సమస్యను కొలిక్కి తెచ్చేందుకే ఎస్సీ వర్గీకరణపై అనేక సంప్రదింపుల తర్వాత నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. 'అది సమష్టి బాధ్యత. అందరం కట్టుబడి ఉండాలి. వర్గీకరణపై మంత్రులు, పార్టీ ప్రతినిధులు జాగ్రత్తగా మాట్లాడాలి. వైకాపా దుష్ప్రచారాల్ని తిప్పి కొట్టాలి. మనం తీసుకునే ఏ రాజకీయ నిర్ణయంలోనూ ఎలాంటి గందరగోళం లేకుండా చూసుకోవాలి' అని తెలిపారు.

# గాంధీనగర్, రవ్వారం గ్రామాల్లో దెబ్బతిన్న పంటల పరిశీలన

## ఏవో సుగుణా బేగం

**(షణ్ముఖ వెలుగు, నూజండ్ల, ఏప్రిల్ 15)**

మండలంలోని గాంధీనగర్, రవ్వారం గ్రామాలలో అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలను మండల వ్యవసాయ అధికారిణి సుగుణా బేగం మంగళవారం పరిశీలించారు. ఈ క్షేత్ర సందర్శనలో వరి, మినుము పంట కోత దశలో వడగండ్ల వర్షం పడటం వలన గింజలు రాలి, తద్వారా కొంతమేరకు దిగుబడులు తగ్గుతున్నట్లు పేర్కొన్నారు. ప్రాథమిక పంట నష్టం వివరాల నివేదికను ఉన్నతాధికారులుకు పంపుతున్నట్లు ఆమె తెలిపారు. ప్రస్తుత దశలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు రైతులకు వివరించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు సునీత, జాహ్నవి, సుధాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





# అగ్నిప్రమాదాల పై అవగాహన



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 15)**

మార్కాపురం అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఈ నెల 15వ తేదీన మార్కాపురంలోని సుందరయ్య కాలనీ నందు అవగాహన సదస్సు నిర్వహించారు. అక్కడి ప్రజలకు గృహాలలో జరిగే ప్రమాదాల గురించి అవగాహన కల్పించి, అదేవిధంగా నివారణ చర్యలు గురించి వారికి తెలిపారు. గృహాలలో సంభవించే గ్యాస్ లీకేజ్ ఫైర్‌ల గురించి అవగాహన కల్పించి, వాటిని ఏ విధంగా నివారించాలో వారికి తెలిపారు. అనంతరం రైల్వే స్టేషన్ నందు అక్కడికి ప్రజలకు పాంప్లెట్లను పంచారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం

# బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి

## జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, ఏప్రిల్ 15)



బడి ఈడు పిల్లలు నూటికి నూరు శాతం బడిలోనే ఉండాలని, అందుకనుగుణంగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. మంగళవారం చీమకుర్తి మండలం, పి.నాయుడుపాలెం గ్రామ సచివాలయంలో ఎన్రోల్మెంట్ డ్రైవ్, ట్రాన్సిషన్, డ్రాప్ అవుట్స్‌కి సంబంధించి విద్యా శాఖ ఆధ్వర్యంలో జరిగిన మండల స్థాయి సమావేశంలో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పాల్గొని, మండలంలో ఎన్రోల్మెంట్, డ్రాప్ అవుట్స్ వివరాలను పాఠశాలల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్యా శాఖలో అనేక సంస్కరణలు తీసుకురావడం జరిగిందన్నారు. జిల్లాలో బడి ఈడు పిల్లలు నూటికి నూరు శాతం బడిలోనే ఉండాలని, అందుకనుగుణంగా ఎన్రోల్మెంట్ డ్రైవ్, ట్రాన్సిషన్, డ్రాప్ అవుట్స్ కి సంబంధించి మండల స్థాయి కార్యాచరణ ప్రణాళికను రూపొందించడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను ప్రజలకు అవగాహన కల్పించడం, విద్యార్థుల తల్లిదండ్రులను భాగస్వాములు చేసి ఎన్రోల్మెంట్ శాతం పెరిగేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. 5 సంవత్సరాలు నిండిన అంగన్ వాడీ పిల్లలందరినీ 1వ తరగతి నందు చేర్పించడం, దిగువ తరగతి నుండి ఎగువ తరగతికి ప్రమోషన్ చేయడం, డ్రాప్ అవుట్ అయి బడి మానేసిన విద్యార్థులను తిరిగి పాఠశాలలో చేర్పించడం తదితర విషయాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. దీనికి గాను విద్యా శాఖ, కార్మిక శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా పోషణ్ పక్వాడా కార్యక్రమంలో భాగంగా న్యూట్రిషన్ ఫుడ్ తయారు చేయు విధానంను ఐసిడిఎస్ సిబ్బంది డెమో చేయగా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి కిరణ్ కుమార్, మండల విద్యా శాఖాధికారులు, ఐసిడిఎస్ అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో జరుగుచున్న వాట్సప్ గవర్నెన్స్ అవగాహన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ తమీమ్ పరిశీలించారు.




# ఉపాధిహామీ పనుల్లో పురోగతి చూపాలి

## జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 15)

జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద నిర్దేశించిన లక్ష్యం మేరకు అందరికి పనికల్పించి, ఉపాధిహామీ పనుల్లో పురోగతి చూపాలి జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ ఆన్సారియా అధికారులను ఆదేశించారు. మంగళవారం చీమకుర్తి మండలం, పి నాయుడుపాలెం పంచాయితీలో జరుగుచున్న ఉపాధిహామీ పథకం పనులను జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆకస్మిక తనిఖీ చేశారు. తొలుత పశువుల నీటి తొట్టె నిర్మాణాన్ని పరిశీలించి, నాణ్యతతో త్వరగా నిర్మించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, డ్వామా పిడి ని ఆదేశించారు. అనంతరం మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం ద్వారా ఫీడర్ చానల్లో పనిచేస్తున్న ఉపాధిహామీ కూలీల దగ్గరకు వెళ్లి ఎన్ని రోజుల నుండి పనిచేస్తున్నారు, ఎంత పని చేసారు అని జిల్లా కలెక్టర్ వారిని అడిగి తెలుసుకున్నారు. హాజరు పట్టిక ప్రకారం కూలీలు హాజరైనారా లేదా పరిశీలించారు. పనిప్రదేశంలో త్రాగునీరు, నీడ తదితర మౌలిక సదుపాయాల కల్పనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పని ప్రదేశంలో కూలీలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికా రులను ఆదేశించారు. ఎండల ప్రభావం ఎక్కువగా ఉన్నందున (తరువాయి 4లో...)



# అది మా భూమే.....

## 1947 నుంచి మా స్వాధీనంలోనే పాస్ బుక్కులతో సహా అన్ని రికార్డులు మా వద్ద ఉన్నాయి

## కొన్ని దుష్ట శక్తులు కారణంగానే అపోహలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 15)

అది మా భూమే, 1947 నుండి ఆ భూమి మా ఆధీనంలోనే ఉంది, పాసుబుక్కులతో సహా అన్ని రికార్డులు మా వద్ద ఉన్నాయి. మా భూమి పై ఎటువంటి అపోహలు వద్దు అని ఒంగోలు మండలం ముక్తినూతలపాడు గ్రామానికి చెందిన రైతులు తెలిపారు. ఒంగోలు మండలం ముక్తినూతలపాడు గ్రామ సర్వేనెంబర్ 15/1 లో ఇటీవల మీడియాలో వచ్చిన కథనాలపై వారు స్పందించి మీడియా సమావేశం మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రైతు సోదరులకు హరిబాబు మాట్లాడుతూ సర్వే నెంబర్ 15/1లో 5 ఎకరాల 10 సెంట్లు భూమిని పోలీస్ డిపార్ట్మెంట్‌లో పనిచేసిన హెడ్ కానిస్టేబుల్ అబ్దుల్ ఖాదర్ నుంచి



1947లో సూదనగుంట వెంకటసుబ్బయ్యకు విక్రయించారన్నారు. అప్పటి నుండి ఆ భూమి మా స్వాధీనంలోనే ఉందన్నారు. మా ఆరుగురు అన్నదమ్ములు పంచుకోగా తల 85 సెంట్లు భూమి వచ్చిందన్నారు. అప్పటి నుంచి తాము పన్ను చెల్లించడంతో పాటుగా, సాగులో ఉన్నామన్నారు. సూదనగుంట కోటేశ్వరరావు మాట్లాడుతూ తమ భూమిని బొల్లినేని అంజిబాబు అనే వ్యక్తికి కౌలుకు ఇవ్వడం జరిగిందని, ఆ భూముల ఆయన వ్యవసాయం చేసుకునేందుకు, పంటలను కాపాడుకునేందుకు చుట్టూ ఫెన్సింగ్ వేశారని తెలిపారు. అయితే కొంతమంది మీడియా వారు మా భూమి పై పలు రకాల కథనాలు ప్రచురించటం బాధాకరమన్నారు. మీడియా వారు తమన అడిగితే పూర్తిస్థాయి పత్రాలు అందజేసే వాళ్ళమని తెలిపారు. వాస్తవాలు తెలుసుకొని వార్తల రాయడం మంచిదని హితవు పలికారు. సూదునగుంటా శేషయ్య మాట్లాడుతూ తాము ఏ రాజకీయ పార్టీ వారికి చెందిన వారము కాదని, కొన్ని దుష్టశక్తుల కారణంగా తమ భూమిపై అపోహలు వచ్చాయని తెలిపారు. తమ వద్ద అన్ని రకాల పత్రాలు భద్రంగానే ఉన్నాయని తెలిపారు. ఎవరికైనా అనుమానం ఉంటే తమ వద్దకు వచ్చి పత్రాలు అడిగితే ఇస్తామని పేర్కొన్నారు. మీడియా సమావేశంలో సూదనగుంట కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఎస్సీ పేద వర్గాల ప్రజల అభ్యున్నతికి సహకారం అందించాలి

## జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 15)

రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి పథకాల కింద ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు అందించాలని నిర్ణయించిన నేపథ్యంలో బ్యాంకులకు కేటాయించిన లక్ష్యాల మేరకు రుణాలు మంజూరు చేసి ఎస్సీ పేద వర్గాల ప్రజల అభ్యున్నతికి తమ వంతు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా బ్యాంకర్లను కోరారు. మంగళవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఎస్సీ కార్పోరేషన్ ఆధ్వర్యంలో ఎస్సి యాక్షన్ ప్లాన్ 2025-26 కింద ఓబిఎంఎంఎస్ స్వయం ఉపాధి పథకం అమలు పై ప్రత్యేక జిల్లా సంప్రదింపుల కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ సామాజిక వర్గాలకు చెందిన వ్యక్తుల ఆర్థిక (తరువాయి 4లో...)



# 68 మంది బాలికలకు స్కాలర్‌షిప్స్ ప్రకటించిన మలబార్ గోల్డ్, డైమండ్స్ ఒంగోలు షోరూం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 15)

ప్రముఖ భారత వ్యాపార సంస్థ, విభిన్న వ్యాపారాల సమ్మేళనం, మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ యొక్క మాతృ సంస్థ మలబార్ గ్రూప్, 2024 ,2025 విద్యా సంవత్సరానికి, 6 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బాలికల కోసం 75,66,00 లక్షల రూపాయల విద్యా స్కాలర్షిప్లను పంపిణీ చేసింది. ఈ ప్రోగ్రాం బాలికల విద్యకు మద్దతు ఇవ్వడంలో మలబార్ గ్రూపు యొక్క నిబద్ధతను నొక్కి చెబుతుంది. ఈ కార్యక్రమాన్ని తమీమ్ అన్సారియా ప్రకాశం జిల్లా కలెక్టర్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్స్, మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్, షోరూం హెడ్ శ్రీ షామీల్ , మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ యొక్క ఇతర మేనేజ్ మెంట్ టీమ్ సభ్యులు, కస్టమర్లు, శ్రేయోభిలాషులు , విద్యార్థులు మొదలగువారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ఏడాది భారతదేశ వ్యాప్తంగా 21,000 మంది బాలికల విద్యకు మద్దతుగా 16 కోట్ల రూపాయలను కేటాయించారు. ఆంధ్ర రాష్ట్రంలోని 142 కళాశాలల్లో చదువుతున్న 1,928 మంది బాలికల విద్యకు మద్దతుగా ఆంధ్ర రాష్ట్రంలో ఈ స్కాలర్షిప్ కార్యక్రమానికి గాను రూ 1.67 కోట్లు కేటాయించింది. వీరిలో ఒంగోలు షోరూంకు చెందిన 68 మంది విద్యార్థులు, 15,66,00 లక్షల రూపాయల విలువగల స్కాలర్షిప్లు మంగళవారం ఏకేవీకే జూనియర్ కళాశాలలో అందుకున్నారు. మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి. అహమ్మద్ ఈ కార్యక్రమం గురించి మాట్లాడుతూ ఈ ప్రపంచాన్ని మార్చే అత్యంత శక్తివంతమైన సాధనం విద్య. విద్యావకాశాలను విస్తృతం చేయడం, జీవితాలను మార్చడం అనే మలబార్ గ్రూప్ యొక్క బలమైన నమ్మకానికి (తరువాయి 4లో...)



# ఎస్సీ పేద వర్గాల ప్రజల అభ్యున్నతికి సహకారం అందించాలి



సాధికారతను పెంచి, స్వయం ఉపాధిని ప్రోత్సహించడానికి ఎస్సి యాక్షన్ ప్లాన్ 2025-26 ను రాష్ట్ర ప్రభుత్వం రూపొందించబడిందన్నారు. మొత్తం 54.60 కోట్ల రూపాయలతో జిల్లాకు 1,305 యూనిట్లు మంజూరు కావడం జరిగిందన్నారు. ఇందులో 21.58 కోట్ల రూపాయలు సబ్సిడీ కాగ, 30.29 కోట్ల రూపాయలు బ్యాంకు రుణమని, మిగిలిన మొత్తం లబ్దిదారులు కట్టాల్సివుంటుందన్నారు. ఎస్సి యాక్షన్ ప్లాన్ 2025-26 కింద బ్యాంకు, బ్రాంచ్ వారీగా, మండల వారీగా రుణ లక్ష్యాలను నిర్దేశించడం జరిగిందన్నారు. ఎస్సి యాక్షన్ ప్లాన్ 2025-26 సంబంధించి ప్రక్రియ పూర్తీ చేయడానికి టీం లైన్ కూడా నిర్దేశించడం జరిగిందన్నారు. అర్హత కలిగిన ఎస్.సి లబ్దిదారులకు రుణాలు మంజూరు చేస్తూ బ్యాంకులకు కేటాయించిన రుణాల మంజూరు లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, బ్యాంకర్లను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా బ్యాంకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించి అర్హత కలిగిన ప్రతి లబ్దిదారునికి రుణాలు మంజూరు చేసేలా బ్యాంకర్లు కృషి చేసి ఎస్సి యాక్షన్ ప్లాన్ అమలులో జిల్లాను మొదటి స్థానంలో నిలపాలన్నారు. ఎస్సీ యాక్షన్ ప్లాన్ కు సంబంధించి ఆన్లైన్లో సైట్ ఓపెన్ కావడం జరిగిందని, ఈ నెల 14వ తేదీ నుంచి మే నెల 13వ తేదీ వరకు నెల రోజుల పాటు ఆన్లైన్లో అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ సమావేశంలో ఎస్సి కార్పొరేషన్ ఈడీ అర్జున్ నాయక్, ఎల్‌డిఎం రమేష్, బ్యాంకర్లు, తదితరులు పాల్గొన్నారు.



# బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి

సచివాలయ సిబ్బందితో కలసి జిల్లా కలెక్టర్ స్వయంగా పి.అనిత ఇంటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం 'మన మిత్ర' పేరుతో ప్రవేశ పెట్టిన వాట్సప్ గవర్నెన్స్ ముఖ్య ఉద్దేశ్యంను దాని వలన కలుగు లాభాలను స్వయంగా వివరించారు.కలెక్టర్ వెంట జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.







## ఉపాధిహామీ పనుల్లో పురోగతి చూపాలి

అన్ని జాగ్రత్తలు తీసుకుని పని చేసుకోవాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అందుబాటులో ఉండేలా చూడాలని సంబంధిత ఉపాధి హామీ పదకం సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కురాకుల వెంకటేశ్వర రెడ్డి, మల్లికార్జున రెడ్డి పొలంలో నిర్మించిన ఫారం పాండ్ ను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి జోసఫ్ కుమార్, తహసీల్దారు బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.






## 68 మంది బాలికలకు స్కాలర్షిప్స్ ప్రకటించిన మలబార్ గోల్డ్, డైమండ్స్ ఒంగోలు షోరూం

ప్రత్యక్ష నిదర్శనం మా స్కాలర్షిప్ ప్రోగ్రామ్ సమాజంలో యువతులకు ఉన్న అడ్డంకులను తొలగించడానికి మేము కట్టుబడి ఉన్నామన్నారు. దీని ద్వారా వారు తమ విద్యావకాశాలను మెరుగుపరుచుకుని, తమ ఆకాంక్షలను నెరవేర్చుకుంటారు. సమాజానికి అర్థవంతంగా ఉపయోగపడతారన్నారు.




## మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల కన్వర్జేషన్ సమావేశం






(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఏప్రిల్ 15)

స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం ఎంపీడీవో డాక్టర్ సుజాత అధ్యక్షతన కాన్వర్జెషన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం ట్రాన్సాక్షన్ కార్యచరణ ప్రణాళిక, ఎన్రోల్మెంట్ డ్రైవ్, బడి బయట పిల్లలను పాఠశాలకు చేర్పించడం ముఖ్య ఉద్దేశం. ఈ సమావేశం ఎంపీడీవో పరిధిలో అన్ని పాఠశాలలో ట్రాన్సాక్షన్ 15వ తేదీ నుండి 20వ తేదీ వరకు అలాగే ఎన్రోల్మెంట్ డ్రైవ్ 21 నుండి 23వ తేదీ వరకు పగడబందీగా అమలు చేయాలని, అదేవిధంగా బడి బయట ఉన్న పిల్లలను తిరిగి ప్రభుత్వ పాఠశాల చేర్పించాలని ఎంపీడీవో డాక్టర్ పి సుజాత అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారిలు ఈ.రవిచంద్రబాబు, టి.హరిబాబు, అంగన్వాడి సూపర్వైజర్ రమాదేవి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ సెక్రటరీలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించిన ఘనత అంబేద్కర్‌కే దక్కుతుంది

సర్పంచ్ కంచర్ల కోటేశ్వరమ్మబాబు



(షణ్ముఖ వెలుగు, నూజండ్ల, ఏప్రిల్ 15)

సమాజంలో అంటరానితనం, బానిసత్వం, అస్పృశ్యతల నిర్మూలనకు, వివక్షపై అలుపెరుగని పోరాటం చేసి, అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించిన ఘనత అంబేద్కర్‌కే దక్కుతుందని సర్పంచ్ కంచర్ల కోటేశ్వరమ్మబాబు అన్నారు. మండలంలోని ములకలూరు గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జన్మదిన పురస్కరించుకొని ఆయన విగ్రహాన్ని గ్రామసర్పంచ్ కంచర్ల కోటేశ్వరమ్మబాబు చేతుల మీదుగా సోమవారం రాత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరునికి ప్రాథమిక హక్కులు లభించడానికి, చట్టం ముందు అందరూ సమానులేనని చాటడానికి, అస్పృశ్యత నేరం అన్న అంశాన్ని చట్టబద్ధం చేయడానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషి మూల కారణమని,నవభారత నిర్మాణంలో అంబేద్కర్ పోషించిన పాత్ర విశేషమైందని,అందరూ సమానంగా, ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు, రిజర్వేషన్లు, అన్ని వెనుకబడిన వర్గాలకు సమానత్వం రావడానికి ముఖ్య కారణం అంబేద్కర్ పోరాటమేనన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నేరెళ్ల రాజు, కమిటీ సభ్యులు మందా లింగయ్య, అక్కులు, కోటేశ్వరరావు, దావీదు, యెగి రాములు, వారణాసి, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన పిటిసి డిఎస్పీ యం బాల సుందరరావు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 15)

సాధారణ బదిలీలో భాగంగా ఒంగోలు పోలీస్ ట్రైనింగ్ కాలేజీ కి మంగళవారం నూతన డిఎస్పీగా యం బాల సుందరరావు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన డిఎస్పీకి జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

## పోషకాహారాన్ని ప్రోత్సహించడమే పోషణ అభియాన్ లక్ష్యం

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఏప్రిల్ 15)

మండలంలోని చౌటపాలెం గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా పోషకాహారాన్ని ప్రోత్సహించడమే పోష అభియాన్ లక్ష్యం అని, దీనిలో భాగంగా పిల్లలు తల్లులు వివిధ రకాల న్యూట్రిషన్ తో తయారు చేయబడిన వివిధ పిండి వంటలు వాటి గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# చేసిన పనులకి బిల్లులు చెల్లించండి మహాప్రభో






(షణ్ముఖ వెలుగు, కొండపి, ఏప్రిల్ 15)

కొండేపి మండలంలోని 19 పంచాయితీలలో జాతీయ ఉపాధి పనిచేస్తున్న కూలీలకు పది వారాల నుంచి డబ్బులు పడక కూలీలకు పూట గడవక పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఉదయం 6 నుండి 10 గంటల వరకి పనిచేస్తున్న కూడా డబ్బులు రావటం లేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారుల స్పందించి కూలి డబ్బులు ఇచ్చే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కూలీల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
కొండపి ఎండిఓ రామాంజనేయులు వివరణ కోరగా మార్చి నెలలో సాధారణంగా డబ్బులుకీ సంబంధించి బిల్లులు పడటం లేట్ అవుతుందని, రెండు మూడు రోజుల్లో కూలీల అకౌంట్లోకి డబ్బులు జమవుతాయని ఎంపీడీవో రామాంజనేయులు తెలిపారు.







# జనసేన పార్టీ తరపున దళితులకు అండగా ఉంటాం

### జనసేన నాయకులు గునుకుల కిషోర్

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 15)

జనసేన పార్టీ తరపున దళితులకు అండగా ఉంటామని జనసేన నాయకులు గునుకుల కిషోర్ అన్నారు. నెల్లూరు రూరల్ రెండవ డివిజన్ గుడిపల్లిపాడులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కిషోర్ గునుకుల మాట్లాడారు. ఇక్కడ నుంచి రెండో డివిజన్ నుంచి జనసేన నాయకులు బాలు ఆధ్వర్యంలో జనసేన పార్టీ తరపున గతంలో అనేకసార్లు సమావేశాలు నిర్వహించారన్నారు. వారి టీం కూటమి గెలుపుకు కృషి చేశారన్నారు. ఎస్సీ కార్పొరేషన్ నుంచి విడుదల చేసిన రుణాల మంజూరు విషయంలో జనసేన పార్టీ సహాయకారిగా నిలుస్తుంది. బడుగు ,బలహీన వర్గాలకు పని చేస్తున్న జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌కి ఆశయాలు కనుగుణంగా జనసేన తరపున అందరికి అండగా నిలబడతామని మాటిచ్చారన్నారు. అదేవిధంగా వీధి దీపం కింద చదువుకొని ఎన్నో కష్టాలను నోర్చి గుడిపల్లిపాడు నుంచి ఉన్నత ఉద్యోగం సాధించిన ఐఏఎస్‌లు దివంగత సుబ్రమణ్యం అన్నారు. నేడు ఉన్నత స్థానంలో సునీల్ ఇలా అనేక మంది ప్రభుత్వ అధికారులుమార్గదర్శకంగా ఉన్నారని గుర్తు చేశారు. కష్టపడి చదవండి... వారందరితో పాటు జనసేన నాయకులు మీకు సహాయకారిగా నిలుస్తారని హామీ ఇచ్చారు. కలిసి సమాజాన్ని గెలవాలంటే వారి సంఖ్య, పేదరికం బట్టి రిజర్వేషన్లు కల్పించాలని భారతదేశానికి మొత్తం సమన్యాయం వర్తింపజేసేటట్లు రిజర్వేషన్ల కై కృషి చేసిన అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నడుస్తామని తెలుపుతూ అంబేద్కర్ జయంతి సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలిపారు. యావత్ భారతదేశం గర్వించేట్లు అప్పటి అసమానతలు తొలగించేందుకు నిరంతర కృషి చేసి, ప్రపంచం గర్వించదగ్గ రాజ్యాంగం నిర్మించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా దళితులు ఉన్న అవకాశాలు ఉపయోగించుకుని, ప్రతి ఒక్కరూ చదువుకోవాలని సూచించారు.





## పౌష్టికాహారం పై అవగాహన కొండపి సిడిపిఓ మాధవిలత

(షణ్ముఖ వెలుగు, కొండపి, ఏప్రిల్ 15)

స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పౌష్టికాహార వారోత్సవాలలో భాగంగా కొండపి మండలం గౌడుగులుపాలెంలోని అంగన్‌వాడీ స్కూల్లో గర్భిణులకు, పిల్లల తల్లులకి పౌష్టిక ఆహారం వాటి విలువలు,






బిడ్డకు తల్లిపాలు ఇవ్వటం వలన పిల్లలు ఆరోగ్యంగా దృఢంగా మానసిక ఎదుగుదల బాగుంటుందని కొండపి సిడిపిఓ మాధవిలత అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ విక్టోరియా రాణి, అంగన్వాడీ టీచర్లు, పిల్లల తల్లులు, గర్భిణులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారం పై ప్రత్యేక దృష్టి పెట్టాలి

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఏప్రిల్ 15)

సరైన పౌష్టికాహారం అందించేందుకు, అవగాహన కల్పించేందుకు అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు కృషి చేయాలని సిడిపిఓ పి సరోజిని, డిఎల్‌పిఓ హనుమంతరావులు కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పౌష్టికాహార పక్షోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం వంటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా సరైన పౌష్టికాహారం అందిస్తూ తల్లి, బిడ్డల్లో రోగనిరోధక శక్తిని పెంపొందించేందుకు పాటుపడాలన్నారు. తక్కువ ఖర్చుతో మంచి పౌష్టికాహారాన్ని అందించే విషయమై కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కార్యకర్తలకు వంటల పోటీలు నిర్వహించారు. తక్కువ ఖర్చుతో మరింత మంచి పౌష్టికాహారాన్ని తయారు చేసిన కార్యకర్తలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి డి ప్రకాశం, సూపర్‌వైజర్‌లు మల్లేశ్వరి, సుమతి, ధనలక్ష్మి, యూనియన్ నాయకులు ఎస్ సుజాత, మల్లేశ్వరి, సుశీల, సత్యవతి, రవి, తదితరులు పాల్గొన్నారు.






## ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఏప్రిల్ 15)




మండలంలో ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకునే అర్హులైన ఎస్సీ అభ్యర్థులు మే 10 తేదీలోపు ఓబి ఎంఎంఎస్ వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మండలంలో అర్హత కలిగిన ఎస్సీ అభ్యర్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని ఎంపీడీవో డాక్టర్ సుజాత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## కావలి జన సైనికుడు కమలేష్ కుటుంబానికి జనసేన నాయకుల పరామర్శ

### జనసైనికులు అందరికీ అధినేత పవన్ కళ్యాణ్ అండ

### జనసేన నాయకులు గునుకుల కిషోర

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 15)





జిల్లా పర్యవేక్షకులు, ఏపీ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ సూచనలతో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన కావలి జన సైనికుడు కొల్లా కమలేష్ ఇంటి సభ్యులను మంగళవారం పరామర్శించారు. జనసేన జిల్లా నాయకులు. జనసేన పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా గత నాలుగు సంవత్సరాల నుంచి కమలేష్ ఇక లేరు అనే నిజాన్ని నమ్మలేకున్నామన్నారు. జన సైనికులందరూ మీ బిడ్డల వంటి వారే ఎటువంటి సహాయ, సహకారాలు కావాల్సిన జనసైనికులు తోడుగా ఉంటారు. అధినేత దృష్టికి విషయాన్ని తీసుకెళ్లి రోడ్డు ప్రమాద భీమా 5 లక్షల రూపాయలు కూడా వీలైనంత త్వరగా విడుదల అయ్యేటట్లు అధిష్టానంతో చర్చిస్తామని మాటిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, కాపు నాయకుడు బెల్లపు సుధా మాధవ్, నూనె రుషికేష్ యాదవ్, మనోజ్, వెంకట్ యాదవ్, పవన్ యాదవ్, జిల్లా సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, యాసిన్, కావలి సీనియర్ నాయకులు వెంకటసుబ్బయ్య, పొబ్బా సాయి, సందీప్, ప్రవీణ్, ఇతర కావలి నాయకులు పాల్గొన్నారు.

## పొదలకూరు రోడ్డు అభివృద్ధిపై సంబంధిత శాఖల అధికారులతో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి సమీక్ష





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 15)

మంగళవారం ఉదయం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో పొదలకూరు రోడ్డు అభివృద్ధి పై కార్పొరేషన్,ఆర్,బి,రెవెన్యూ , విద్యుత్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి,టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి , మాజీ మేయర్ నందిమండలం భాను శ్రీలు. పొదలకూరు రోడ్డు అభివృద్ధికి సంబంధించి అన్ని శాఖల అధికారులు ఎవరి బాధ్యతలు వారు తీసుకొని యుద్ధప్రాతిపదికన నాణ్యతా ప్రమాణాలతో పనులు పూర్తిచేయాలని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి కోరారు.

# రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం
# ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి

### రోడ్డు భద్రత కమిటీ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 15)

నెల్లూరు నగరంలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రధాన కూడళ్ల వద్ద ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటుకు త్వరగా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ కార్తీక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో రోడ్డు భద్రత కమిటీ సమావేశం జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. తొలుత రోడ్డు ప్రమాదాల నివారణకు చేపడుతున్న కార్యక్రమాలను ఆర్‌అండ్‌బి ఎస్‌ఈ గంగాధర్ కమిటీ సభ్యులకు వివరించారు. రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు వివిధ శాఖల ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమాలను ప్రధాన కూడళ్లు, కళాశాలలు, హైస్కూల్‌లలో చేపడుతున్నట్లు చెప్పారు. గత సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తీసుకున్న పలు నిర్ణయాలను అమలు చేయగా, మరికొన్ని పెండింగ్‌లో వున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా రోడ్డు భద్రతా కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో ప్రమాదాల నివారణకు అన్ని భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు నెల్లూరు నగరంలో ట్రాఫిక్ రద్దీ పెరిగిపోతున్న దృష్ట్యా ఏసి కూరగాయల మార్కెట్ సెంటర్, జిల్లా పోలీసు కార్యాలయం సెంటర్, కెవిఆర్ జంక్షన్, కనకమహల్ సెంటర్, రామలింగాపురం, విఆర్‌సి ప్రధాన కూడళ్లలో సిగ్నల్ వ్యవస్థను మే నెల మొదటివారంలోగా ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గతంలో ఏర్పాటుచేసిన సిగ్నల్స్ వ్యవస్థలోని లోటుపాట్లు మళ్లీ పునరావృతం కాకుండా పకడ్బందీగా సిగ్నల్ పాయింట్లను ఏర్పాటుచేయాలని సూచించారు. నగరంలో ఇంకా సిగ్నల్ పాయింట్లు అవసరమైన ప్రదేశాలను ఎంపిక చేయాలని సూచించారు. బుజబుజనెల్లూరు నుంచి కోవూరు వరకు గల జాతీయరహదారిపై ప్రమాదాలు జరుగుతున్న 11 ప్రాంతాల్లో సోలార్ లైటింగ్‌ను ఏర్పాటు చేయాలని ఎన్‌హెచ్ అధికారులను ఆదేశించారు. అలాగే జాతీయరహదారిపై



వాహనదారులు విశ్రాంతి తీసుకునేందుకు మనుబోలు సమీపంలో సర్వేల్యాండ్‌రికార్డుల అధికారి కొన్ని ప్రదేశాలను ఎంపిక చేశారని, వీటిలో ఒక ప్రదేశాన్ని ఎంపికచేసి వాహనదారుల విశ్రాంతి కోసం అన్ని మౌలికవసతులతో ఏర్పాట్లు చేయాలని ఎన్‌హెచ్ అధికారులకు సూచించారు. పంచాతీరాజ్, ఆర్‌అండ్‌బి రహదారుల వద్ద స్పీడ్‌బ్రేకర్లు, పెయింటింగ్, హెచ్చరిక బోర్డులను ఏర్పాటుచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పొదలకూరురోడ్డు వద్ద డివైడర్ పనులు త్వరగా పూర్తిచేయాలన్నారు. జాతీయరహదారిపై మద్యం దుకాణాలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు నగరంలో రద్దీ ప్రాంతాల్లో రోడ్డును ఆక్రమించి ఏర్పాటుచేసిన దుకాణాలు, ఇతర ఆక్రమణలను తొలగించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో పశువులను రోడ్లపై వదలకుండా చూడాలని, పశువులకు రేడియం స్టిక్కర్లను ఏర్పాటుచేయాలని పంచాయతీ అధికారులకు సూచించారు. జాతీయ రహదారులతో కలిసే పంచాయతీరాజ్ రహదారుల వద్ద ప్రమాదాల నివారణకు 52 ప్రాంతాల్లో భద్రతా చర్యల కోసం రూ.168లక్షలతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు అధికారులు జేసీకి వివరించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వీటిలో 33 ముఖ్యమైన ప్రాంతాల్లో ఉపాధిహామీ పథకం ద్వారా భద్రతా చర్యలు చేపట్టేందుకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. అలాగే ఆర్‌అండ్‌బికి సంబంధించి ప్రమాదభరిత ప్రాంతాల్లో 120 లక్షలతో భద్రతా చర్యలకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు ఆర్‌అండ్‌బి ఎస్‌ఈ తెలిపారు. నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నగరంలో 3200 లైట్లు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలుపగా, ఇంకా అవసరమైన ప్రాంతాల్లో సెంట్రల్ లైటింగ్, హైమాస్ట్ లైట్లు ఏర్పాటుచేయాలని అధికారులను జేసీ ఆదేశించారు. వార్డుఅమెనిటీ సెక్రటరీల ద్వారా సర్వే చేయించి అవసరమైన ప్రాంతాల్లో లైటింగ్ ఏర్పాటుచేయాలన్నారు. ధనలక్ష్మీపురం వద్ద డివైడర్ బ్రేక్ వచ్చిన ప్రాంతాల్లో రేడియం స్టిక్కర్లు ఏర్పాటుచేయాలన్నారు. హిట్ అండ్ రన్ కేసులను త్వరగా పరిష్కరించాలని పోలీసులను ఆదేశించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వాహనదారులపై కఠినచర్యలు తీసుకోవాలన్నారునెల్లూరు నగరంలో 390 సిసి కెమెరాలు పనిచేస్తున్నాయని మున్సిపల్ అధికారులు తెలుపగా, వీటిని నిరంతరం పర్యవేక్షించేందుకు పోలీసుకంట్రోల్‌రూంకు అనుసంధానం చేయాలని సూచించారు. ఈ-డార్ ఆన్‌లైన్ సిస్టంలో అన్నిశాఖల అధికారులు తప్పనిసరిగా డేటా ఎంట్రీ పూర్తిచేయాలని, అన్ని హాస్పిటల్స్‌లో ఇందులో నమోదయ్యేలా చూడాలని వైద్యారోగ్యశాఖ అధికారులకు జేసీ సూచించారు. ఈ డేటా ఆధారంగా ఏ ప్రదేశంలో ఎక్కడా ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయో తెలుసుకుని నివారణ చర్యలు చేపట్టాలన్నారు. నగరంలో ప్రైవేటు వాహనాలు నిలుపుదల చేసేందుకు హైవే సమీపంలోని శ్రీవేణుగోపాలస్వామి కాలేజీని ఎంపిక చేసినట్లు చెప్పారు. ఇందుకు దేవాదాయశాఖ నుంచి అనుమతి రావాల్సి వుందన్నారు. అలాగే మద్రాసు బస్టాండు నుంచి కలెక్టరేట్ వరకు వాహనదారులు ఇష్టప్రకారం పార్కింగ్ చేస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని, దీనికి పరిష్కారమార్గం చూపుతూ పూర్తి వివరాలను వచ్చేసమావేశంలో తెలపాలని అధికారులను ఆదేశించారు. పబ్లిక్ ప్రదేశాల్లో పార్కింగ్ చేస్తున్న వారికి జరిమానాలు విధించాలన్నారు. అధికారులందకూ సమావేశంలో చర్చించిన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని ఈ సందర్భంగా జేసీ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నెల్లూరు, ఒంగోలు ఎన్‌హెచ్‌ఎ పిడిలు ఎం.కె. చౌదరి, ఎం. విద్యాసాగర్, సర్వేల్యాండ్‌రికార్డుల ఎడి నాగశేఖర్, డిఎస్పీ జి. శ్రీనివాసరావు, ట్రాఫిక్ సిఐ కె రామకృష్ణ, మున్సిపల్ ఎస్‌ఈలు రామ్మోహన్‌రావు, జానీ తదితరులు పాల్గొన్నారు.







# మదమంచిపాడు తిరనాళ్లకు పగడ్బందీగా ఏర్పాట్లు

### ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

### తిరునాళ్ల ఏర్పాట్ల పై అధికారులతో చీఫ్ విప్ జీవీ సమీక్ష సమావేశం



(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఏప్రిల్ 15)

మదమంచిపాడు వీరాంజనేయులు స్వామివారి తిరునాళ్లలో భక్తులకు ఎలాంటి ఇబ్బంది, అసౌకర్యానికి తావు లేకుండా పగడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తెలిపారు. అందుకోసం మంచనీళ్లు, శాంతిభద్రతల నుంచి తీర్థప్రసాదాల వరకు లోపాలకు తావులేకుండా చర్యలు ఉండాలని అధికారులకు ఆయన దిశానిర్ధేశం చేశారు. ఈ నెల 17వ తేదీ నుంచి ప్రారంభం కాబోతున్న వినుకొండ మండలం మందమంచిపాడు శ్రీ వీరాంజనేయస్వామి తిరునాళ్లపై మంగళవారం వినుకొండ తహాసీల్దార్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో తిరునాళ్ల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తిరనాళ్లలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, భక్తులకు అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేయడంలో అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. భక్తుల సౌకర్యమే ప్రథమ ప్రాధాన్యమన్నారు. తాగునీటి సమస్య తలెత్తకుండా తాగునీటి ప్యాకెట్లు, మజ్జిగ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఎండ తీవ్రతకు గురికాకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. మరీ ముఖ్యంగా పోలీస్, దేవదయ శాఖ తరఫున అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఆర్టీసీ తరఫున రూ.20కే ప్రయాణ సౌకర్యం ఏర్పాటు చేస్తున్నామని, ఎప్ప టికప్పుడు బస్సు తిరుగుతూ ఉంటాయన్నారు. అగ్నిమాపక సిబ్బంది అక్కడే ఉండి అన్నీ పర్యవేక్షిస్తారన్నారు. వైద్యారోగ్య సిబ్బంది 24 గంటలు 3షిఫ్టుల్లో అన్ని అత్యవసర సేవలు, మందులతో అందుబాటులో ఉంటారన్నారు. పంచాయతీరాజ్ సిబ్బంది పారిశుధ్యం పనులు చూస్తారని మొత్తం ఏర్పాట్లను తాహసీల్దార్ సమన్వయం చేస్తారన్నారు. ఎక్కడా సమన్వయం లోపం రాకూడదన్నీ ఈ సందర్భంగా అధికారులందరికీ ఆయన స్పష్టం చేశారు. భక్తులంతా ప్రశాంతంగా దర్శనం చేసుకుని స్వామి వారి ఆశీస్సులు పొందాలన్న లక్ష్యం గానే అంతా పని చేయాలని సూచించారు.







# వైసీపీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన
# టిడిపి యాక్టివిస్ట్‌ల పై చర్యలు తీసుకోవాలి

### పోలీసులకు మెమొరండం అందజేసిన వైసీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు, కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున, విద్యార్థి విభాగం అధ్యక్షులు ఆశ్రిత్‌రెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 15)

నెల్లూరు బాలాజీ నగర్ పోలీస్ స్టేషన్‌లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు, కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున విద్యార్థి విభాగం అధ్యక్షులు ఆశ్రిత్ రెడ్డి పోలీసులను కలిసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పై అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేసిన టిడిపి సోషల్ మీడియా యాక్టివిస్టులు సీమరాజా అలియాస్ చంద్రకాంత్ చౌదరి, యాష్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ పోలీసులకు మెమొరాడం అందజేశారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో జగన్మోహన్ రెడ్డి ప్రజలకు జనరంజక పాలన అందించారని జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున తెలిపారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచివైసీపీ నాయకులు, కార్యకర్తల పై తప్పుడు కేసు బనాయించి వారిని ఇబ్బందులు గురి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగానే తెలుగుదేశం పార్టీ ఇలాంటి ఆకృత్యాలు పాల్పడుతుందని మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ఏడాది కాలం అస్తవ్యస్త పాలనతో ప్రజలను ఇబ్బందికి గురి చేస్తుందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల గురించి ప్రజలు ఎక్కడ ప్రశ్నిస్తారొననివాటిని డైవర్ట్ చేసేందుకుటిడిపి సోషల్ మీడియా యాక్టివిస్ట్‌ల చేత ఈవిధమైన దుశ్చర్యలకు పాల్పడుతుందన్నారు. ముఖ్యంగా టిడిపి సోషల్ మీడియా యాక్టివిస్ట్ లు సీమ రాజా అలియాస్ చంద్రకాంత్ చౌదరి, యాష్ వీరిద్దరూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీపై సోషల్ మీడియా వేదికగా. డిబేట్లు, నిర్వహిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తూ కార్యకర్తల మనోభావాలను కించపరుస్తున్నారని తెలిపారు. వారి ఇరువురిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని, పోలీసులను కోరామని పోలీసులు ఈ విషయంలో చర్యలు తీసుకోకపోతే న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# తప్పులు చేశాడు కాబట్టే కాకాణి పారిపోయాడు

**పోలీసులకు చిక్కకుండా పారిపోవడంలో కాకాణి నంబర్ 1**
**అంతర్జాతీయ నేరస్తులు దొరుకుతున్నారు కానీ కాకాణి చిక్కడం లేదు**
**కాకాణి లాంటి వ్యక్తి జిల్లా అధ్యక్షుడిగా ఉన్నందుకు వైసీపీ నేతలు సిగ్గుపడాలి**
**సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఘాటైన వ్యాఖ్యలు**

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 15)**



ఒక పనిమాలినోడిని, పట్టపగలు దొంగతనాలు చేసి తప్పించుకుని తిరిగేవాడిని వెనకేసుకొస్తారా అని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కాకాని గోవర్ధన్ రెడ్డి పై ఘటైన వాక్యాలు మంగళవారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోవర్ధన్ రెడ్డి వాడే భాషను ఎవరైనా మీపై మాట్లాడితే బాగా మాట్లాడారని చప్పట్లు కొడతారా? తోడేరు రెడ్డికి సంబంధం లేకుండానే పొరుగూరు వరదాపురంలో వేల కోట్ల విలువైన క్వార్ట్జ్ అక్రమ మైనింగ్ జరిగిందంటారా అని ప్రశ్నించారు. నెల్లూరు రాజకీయాల్లో కాకాణి లాంటి వ్యక్తి ఉండటం మనందరి ఖర్మ అని పేర్కొన్నారు. నెల్లూరులో కోర్టు వాయిదాకు హాజరైన సందర్భంగా మీడియాతో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ కరోనా విపత్తు సమయంలో ఆనందయ్య ఆయుర్వేదం మందును వెబ్‌సైట్ ద్వారా అమ్మకానికి ఉంచిన నర్మదరెడ్డి నాపై పెట్టిన కేసుకు సంబంధించి ఈ రోజు కోర్టుకు హాజరయ్యాను. కేసు విచారణ వచ్చే వారానికి వాయిదా పడిందన్నారు. అప్పట్లోనే ఆనందయ్యతో పాటు ఆయన కుమారుడు తాము ఆయుర్వేదం మందుకు అమ్మకానికి పెట్టలేదని, ఆ వెబ్ సైట్‌తో సంబంధం లేదని ఖండించారు. నాపై నర్మద రెడ్డి చేత కాకాణి గోవర్ధన్ రెడ్డి కృష్ణపట్నం పోర్టు స్టేషన్‌లో కేసు పెట్టించారు. ఇటువంటివి నాపై 18 కేసులు ఉన్నాయి..వాటిలో ఒక కేసును హైకోర్టు క్వాష్ చేసింది. నాపై బనాయించిన అక్రమ కేసుల విషయాన్ని అసెంబ్లీలో ప్రస్తావిస్తే ఇక్కడ కాకాణి నన్ను దరిద్రుడా, అష్ట దరిద్రుడా అని తిట్టాడు. మొన్న క్వార్ట్జ్ అక్రమ మైనింగ్ కేసులో అరెస్టు భయంతో నెల్లూరు నుంచి పరారైన తర్వాత హైదరాబాద్‌లో ఓ మీడియాతోనూ అదే విధంగా మాట్లాడాడు. ఏదో కొంప మునిగిపోయిందని ప్రెస్ మీట్ల మీద ప్రెస్ మీట్లు పెడుతున్న వైసీపీ ఇన్ చార్జిలకు, ఎంపీ, ఎమ్మెల్సీలకు సమాధానంగా ఈ విషయాలు చెబుతున్నానన్నారు. ఆనందయ్య ఆయుర్వేదం మందును అమ్మకానికి పెట్టిన సమయంలో నేను మాట్లాడిన ప్రెస్ మీట్ వీడియో మీడియా ప్రతినిధులందరి దగ్గర ఉంది.నేను ఏమైనా తప్పు మాట్లాడానా చూడండన్నారు. ఆ రోజు నా తల్లిని, తండ్రిని దూషించాడు. ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీ గురుమూర్తి, మిగిలిన వైసీపీ ఇన్ చార్జిలు, మాజీ ఎమ్మెల్యేలందరికీ నేను ఒక్క మాట చెబుతున్నా.. కాకాణి వాడే భాషనే మీపై వాడిస్తానేనైతే ఆ భాష మాట్లాడలేను,మా నాయకుల్లో ఎవరో ఒకరి చేత మాట్లాడిస్తా,మీ తల్లిదండ్రులను తిడతారు. ఆయన వాడే దరిద్రుడు వంటి పదాలను వాడుతారు. అప్పుడు కూడా మీరు చప్పట్లు కొడతారా అన్నారు. ఇటువంటి భాషతో మేము హ్యాపీ అని మీరు మెసేజ్ పెడతారా ఇటువంటి భాష వాడండి అని అందరికీ చెబుతారా అన్నారు. పబ్లిక్ లైఫ్ లో ఉండేటప్పుడు కొంచెమైనా సిగ్గుండాలి, ఒక పనికిమాలినోడ్ని, ఒక దోపిడీదారుడిని వెనకేసుకొస్తారా అన్నారు. క్వార్ట్జ్ అక్రమ రవాణా చేస్తే తప్పుడు కేసు అని మాట్లాడుతారా అన్నారు. కాకాణి సొంత మండలం పొదలకూరుసొంతూరు తోడేరు పక్కనే వరదాపురం అక్కడ పట్టపగలే భారీ దోపిడీ ,మైనింగ్ లీజు లేకుండా 14 ప్రొక్లెయిన్లు, 30 డంపర్లు, ఒక గోదాముతో పాటు మరో ట్రక్కులో ప్రమాదకర పేలుడు పదార్థాలు వందల కోట్ల విలువైన క్వార్ట్జ్ అక్రమ తవ్వకం ఇవన్నీ కాకాణికి తెలియదంటారా అన్నారు. రెండు బస్సుల్లో హిజ్రాలు, మరో రెండు బస్సుల్లో రౌడీలు వచ్చిన సంగతి కూడా కాకాణికి తెలియదు,మీకు అసలే తెలియదు. కాకాణి గోవర్ధన్ రెడ్డి ఒక బుద్ధిమంతుడు అని మీరందరూ చెబుతారా అని వ్యగ్యాంస్త్రాలు సంధించారు. వదరాపురం రుస్తుం మైన్ లో అక్రమంగా తవ్విన క్వార్ట్జ్‌ని తోడేరులో నిల్వ చేశారనే విచారణలో తేలింది. అది కూడా కాకాణికి తెలియదని మీరు సెలవిస్తారా అన్నారు. అప్పట్లో మంత్రి అయిన కాకాణి గోవర్ధన్ రెడ్డికి తోడేరులో క్వార్ట్జ్ అక్రమంగా నిల్వ చేసిన విషయం తెలియదని, ఆయన ఏ పాపం ఎరుగడని మీరు చెబుతున్నారు. అటువంటి వ్యక్తిని జిల్లా అధ్యక్షుడిగా ఎలా పెట్టుకున్నారని వైసీపీని ప్రశ్నించారు. అతన్ని ఆ స్థానంలో కూర్చోపెట్టుకున్నందుకు మీరు సిగ్గుతో తలదించుకోవాలని చురకలు అంటించారు. నేను మగోణ్ణి, పోలీసు కేసులకు అదరను, బెదరను అన్న కాకాణి ఈ రోజు ఎక్కడికి పోయాడు అన్నారు. తప్పు చేశాడు కాబట్టే పిరికి పందలా పారిపోయాడన్నారు. గతంలోనూ విదేశాల్లో నాకు ఆస్తులున్నాయని నకిలీ పత్రాలు సష్టించి ఊరు వదిలి ఉడాయించాడు. కట్టుకున్న లుంగీతో రెండు నెలలు కనిపించకుండాపోయి సుప్రీంకోర్టుకు వెళ్లి కండిషన్ బెయిల్ తెచ్చుకున్నాడు. రోజూ నెల్లూరు రూరల్ పోలీసు స్టేషన్ కు వెళ్లి కానిస్టేబుల్ వద్ద రెండు నెలలు సంతకం పెట్టివచ్చాడు. కాకాణిని పట్టుకోవడం కోసం ఆరు పోలీసు బృందాలు పనిచేస్తున్నాయంటఎక్కడా కనిపించడం లేదంట అన్నారు. ఇటువంటి మోసగాళ్లు, తప్పులు చేసి పారిపోయే పిరికి పందలు, పట్టపగలు దోపిడీ చేసే దొంగల గురించి మీరు రోజుకొక స్టేట్మెంట్ ఇస్తారా అన్నారు. ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డికి కాకాణి గోవర్ధన్ రెడ్డి చాలా బుద్ధిమంతుడిగా కనిపిస్తున్నాడంట.చంద్రశేఖర్ రెడ్డి కూడా ఒక బుద్ధిమంతుడు కదా కాబట్టే ఆయనకు కూడా అలాగే కనిపిస్తున్నాడేమో అన్నారు. మీకు సిగ్గు,శరం, దమ్ము ఉంటే కాకాణిని తీసుకొచ్చి పోలీసుల నోటీసులకు సమాధానం ఇప్పించండి..తప్పు చేయకపోతే వచ్చి సమాధానం చెప్పించండన్నారు. వరదాపురం రుస్తుం మైన్, మొగళ్లూరు, ముదిగేడు, మరుపూరులో కాకాణికి తెలియకుండానే క్వార్ట్జ్ దోపిడీ జరిగిందని చెబుతారా. అసలు మీరు ఏం మాట్లాడుతున్నారో మీకు అర్థం అవుతుందా అన్నారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి ఈ రోజు చేసిన పాపాలకు ఫలితం అనుభవిస్తున్నాడు . పోలీసులకు చిక్కకుండా పారిపోతే ఎలాంటి నరకప్రాయమైన పరిస్థితులు ఎలా ఉంటాయో నా స్నేహితుడు చెబితే విన్నాను. భార్యాపిల్లలు, స్నేహితులతో మాట్లాడకుండా, ఫోన్ వాడకుండా, డెబిట్, క్రెడిట్ కార్డులు వాడకుండా, ఏ వైపు నుంచి శబ్దం వచ్చినా నిద్రపట్టక నరకం అనుభవించానని చెప్పాడు. పారిపోవడం కన్నా జైలుకు వెళ్లడమే మేలనిపించింది అన్నాడు. అటువంటి నరకాన్ని ఈ రోజు కాకాణి అనుభవిస్తున్నాడు. ఇడిమేపల్లి భూములకు సంబంధించి నాపై మొదటి కేసు పెట్టించారు.పోలీసులు నోటీసులిస్తే వెంకటాచలం పోలీసు స్టేషన్ లో విచారణకు హాజరయ్యాను. నేనిచ్చిన డాక్యుమెంట్లు చూసి పోలీసులు నోరు తెరుచుకున్నారు. నన్ను విచారిస్తుండగానే పోలీసులకు ప్రతి 10 నిమిషాలకు ఒకసారి ఫోన్ చేశాడు. అరెస్ట్ చేయమని పదేపదే చెప్పాడు. కానీ పోలీసులు ఆ సాహసం చేయలేదు,ఎందుకంటే నేను ఏ తప్పూ చేయలేదు. నర్మదరెడ్డితో పెట్టించిన రెండో కేసులోనూ నేను పారిపోలేదు. జిల్లా టీడీపీ ఆఫీసులో కూర్చుని ప్రెస్ మీట్ పెట్టి సవాల్ విసిరాను. హైకోర్టుకు పోయి స్టేలు తెచ్చుకునే ఓపిక నాకు లేదు. అరెస్ట్ చేసుకోమని చెప్పాను, పోలీసులను పంపించమని కాకాణి కూడా సూచించాను. నేను ఏ తప్పు చేయకుండానే ఈ రోజు కోర్టుల చుట్టు తిప్పుతున్నాడు. కాకాణికి మాత్రం పోలీసుల విచారణకు హాజరయ్యే దమ్ము లేదు. అటువంటి పనికిమాలినోళ్లని జగన్మోహన్ రెడ్డి మంత్రులుగా, జిల్లా అధ్యక్షులుగా నియమించుకోవడం సిగ్గుచేటు. ఈ రోజు కాకాణి గోవర్ధన్ రెడ్డి 11 నియోజకవర్గాలకు నాయకుడంట ఈయన్ని చూసి అందరూ నేర్చుకోవాలేమో. నెల్లూరు జిల్లాలోని వైసీపీ నాయకులందరూ కాకాణి మాదిరిగా దోపిడీలు, దొంగతనాలు, పనికిమాలిన పనులు, తప్పుడు పనులు చేసి పారిపోవడం ఫాలో అవ్వాలేమో. ఇలాంటి వ్యక్తిని జిల్లా అధ్యక్షుడిగా నియమించినందుకు జగన్మోహన్ రెడ్డికి సిగ్గుండాలి. మా తల్లిదండ్రుల గురించి కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడిన రోజే జగన్ రెడ్డి చెప్పుతో కొట్టివుండాలి. నిన్న వైఎస్ భారతి గురించి ఒకరు అసభ్యంగా మాట్లాడితే మా నాయకులు ఎత్తి లోపల వేయించారు. ఆ పనిని జగన్ రెడ్డి ఎప్పుడో చేయించుండాలి..వల్లభనేని వంశీ, కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడిన సమయంలో ఆ పని చేసుండాలి. అసెంబ్లీలో ఆ పనికిమాలినోళ్లు అసభ్యంగా మాట్లాడుతుంటే జగన్ రెడ్డి నవ్వుతూ, ఎగురుతూ, కులుకుతూ కూర్చున్న జగన్మోహన్ రెడ్డికి ఈ రోజు 11 సీట్లు వచ్చే గతి పట్టించింది. తల్లిదండ్రుల గురించి కాకాణి మాట్లాడిన రోజే జగన్ రెడ్డి ముఖం మీద కొట్టి చర్యలు తీసుకునేవుంటే ఇంకో నాలుగు సీట్లు అయినా వచ్చుండేవి. వైసీపీ అంతం కావడానికి కారణం జగన్మోహన్ రెడ్డి ఇలాంటి వారిని సమర్థించడమే. కాకాణి గోవర్ధన్ రెడ్డి పారిపోవడంలో అత్యంత సమర్థులుఈ మాట ఎలా చెప్పగలుతున్నానంటే. పంజాబ్ నేషనల్ బ్యాంకులో 13 వేల కోట్లు మోసం చేసిన మెహుల్ చోక్సీని బెల్జియంలో అరెస్ట్ చేశారు. ముంబై పేలుళ్ల కేసులో నిందితుడైన తహవూర్ రాణాను అమెరికాలో అరెస్ట్ చేశారు. అంతర్జాతీయ నేరస్థులు దొరికినా కాకాణి గోవర్ధన్ రెడ్డి దొరకడం లేదంట. పోలీసుల కళ్లు గప్పి పారిపోవడం, తప్పించుకుని తిరగడంలో అంతర్జాతీయ స్థాయిలో కాకాణి నెంబర్ 1. బెల్జియం, అమెరికాలో ఉన్న వాళ్లు దొరుకుతున్నా ఈయన మాత్రం చిక్కడం లేదు. కాకాణి ఈ విద్య ఎక్కడ నేర్చుకున్నాడోఏ స్కూలులో ట్రైనింగ్ తీసుకున్నాడో, ఆయన ట్రైనర్, బ్యాక్ గ్రౌండ్ ఎవరో జగన్మోహన్ రెడ్డి అయినా అరెస్ట్ అయి జైలుకెళ్లాడు. కాకాణి మాత్రం దొరకడంలేదు. పోలీసులు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు,విదేశాలకు పారిపోతాడనే అనుమానంతో లుక్ అవుట్ వారు నోటీసు కూడా ఇచ్చారు. తప్పులు చేసి పారిపోవడంలో అత్యంత చాణక్యుడు, చాకచక్యం కలిగిన వాడు కాకాని గోవర్ధన్ రెడ్డి. అలాంటి వ్యక్తి నెల్లూరు జిల్లా రాజకీయాల్లో ఉండటం మనందరి ఖర్మ అని సోమిరెడ్డి విమర్శించారు.

# పోషణ్ పక్వాడాలో మహారాణి, మహారాజు రుచులు భలే







**(షణ్ముఖ వెలుగు, కంభం, ఏప్రిల్ 15)**

పోషణ పక్వాడ పక్షోత్సవాల్లో భాగంగా మంగళవారం మహారాణి మహారాజు పౌష్టికాహార ప్రదర్శన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. బేస్తవారిపేట ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అన్ని అంగన్వాడి కేంద్రాల నుండి రుచులకు అభిరుచులను జోడిస్తూ, తమదైన శైలిలో పోషకాలతో కూడిన పౌష్టికాహార పదార్థాలను తయారు చేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జడ్పిటిసి కొత్తపల్లి జ్యోతి మాట్లాడుతూ ఆహారాల రుచి, శుచి పోషకాలు ఆహార్యానికి అద్దం పడతాయని, మన జీవన శైలిలో పౌష్టికాహార ప్రాముఖ్యతను తెలిపేందుకు పోషణ పక్వాడ పక్షోత్సవ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని అన్నారు. సిడిపిఓ నీలోఫర్ బేగం మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికల సమగ్ర ఆరోగ్య అభివృద్ధి లక్ష్యంగా పోషణ్ పక్వాడ పక్షోత్సవాలను నిర్వహిస్తున్నామని, ప్రతి ఒక్కరూ పోషక విలువల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం మహారాణి-మహారాజు పౌష్టికాహార వంటల పోటీల్లో గెలుపొందిన కార్యకర్తలకు బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో జడ్పిటిసి కొత్తపల్లి జ్యోతి, సూపర్వైజర్ నాగ చెంచులక్ష్మి, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగన్వాడీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి

**ఎంఈవోలు బి మాల్యాద్రి, టి శ్రీనివాసులు**





**(షణ్ముఖ వెలుగు, కంభం, ఏప్రిల్ 15)**

అంగన్వాడీ కేంద్రాలలో పీపి-2 పూర్తిచేసిన పిల్లలందరినీ సమీప ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఎంఈవోలు బి.మాల్యాద్రి, టి.శ్రీనివాసులు అన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ఎన్రోల్మెంట్ డ్రైవ్ సమావేశంలో అంగన్వాడి కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ-2 పూర్తి చేసిన అంగన్వాడి పిల్లలందరూ 100% ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు అంగన్వాడీ కార్యకర్తలు కృషిచేయాలని, పూర్వ ప్రాథమిక స్థాయిలో డ్రాప్ఔట్ కాకుండా చూసే బాధ్యత అంగన్వాడి కార్యకర్తలదేనని అన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి కొత్తపల్లి జ్యోతి, క్లస్టర్ హెడ్మాస్టర్లు, సిఆర్పీలు, సీడీపీఓ, సూపర్వైజర్, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# జోనల్ సీఎంఈ బోన్ ట్యూమర్ క్విజ్ పోటీల్లో విద్యార్థుల సత్తా



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 15)**

మంగళగిరి ఎన్ఆర్ఐ మెడికల్ కాలేజీలో జరిగిన జోనల్ సీఎంఈ బోన్ ట్యూమర్ క్విజ్ పోటీల్లో ఒంగోలు మెడికల్ కాలేజీ విద్యార్థులు సత్తా చాటారు. ఆర్ దివ్య , పిజి పాథాలజీలో ద్వితీయ బహుమతి, మౌనిత ఎం మూడో బహుమతి గెలుచుకున్నారు. పి జి విద్యార్థులు ఈ ఘనత సాధించటం పట్ల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడుకొండలరావు, వైస్ ప్రిన్సిపాల్, పాథాలజీ ప్రొఫెసర్ డాక్టర్ సుధాకర్‌లు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఛాంబర్‌లో విద్యార్థులను అభినందించారు.

# అన్ని ఆరోగ్యసేవలు సకాలంలో అందించాలి

**జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ టి వెంకటేశ్వర్లు**

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 15)**

ఈ నెల 15వ తేదీ మంగళవారం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు కొత్తపట్నం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలోని ఆలూరు గ్రామంలోని ఆర్ ఆర్ కాలనీకి ఇటీవల వలసపై వచ్చిన వలస కార్మికులను సందర్శించి పరామర్శించి వారియొక్క ఆరోగ్య పరిస్థితులను గురించి వివరణ సేకరించారు. వారికి ఆరోగ్య పరముగా అందవలసిన అన్ని ఆరోగ్యసేవలను సకాలంలో అందించాలని కొత్తపట్నం ప్రాథమిక ఆరోగ్యకేందం వైద్యాధికారిణి అదేశించారు. ఆర్.ఆర్. కాలనీలోని వలస కార్మికులకు మధుమేహ, రక్తపోటు పరీక్షలు, హెచ్.బి.పరీక్షలను నిర్వహించారు. కొత్తపట్నం ప్రాథమిక ఆరోగ్యకేంద్రము సిబ్బంది ద్వారా అవసరమైన వారికి మందులు సరఫరా చేశారు. ఆధార్ కార్డు లేనివలస కార్మికులకు సంబంధిత సచివాలయ సిబ్బందితో మాట్లాడి వారి ఆధార్ కార్డ్ ఇప్పించేలా ఆదేశించారు. వారి ఆరోగ్య పర్యవేక్షణకు ఆ ఉప కేంద్ర పరిధిలోని ఏ.యన్.యమ్. ,యమ్.యల్.హెచ్.పి., ఆషాలకు తగు ఆదేశములను జారీ చేసి కాలానుగుణముగా వలస కార్మికులకు సంక్రమించు అంటువ్యాధులపై తగిన అవగాహన కల్పించి అవసరమైన ముందుస్తూ వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రములో ప్రతి నెల జరిగే యఫ్.డి.పి. కార్యక్రమము నెలలో ఒకరోజు ఆర్.ఆర్.కాలనీ నందు నిర్వహించి వలస కార్మికులకు అవసరమైన అన్ని వైద్య పరీక్షలు , చికిత్యలు అందించాలని ఆదేశించారు. అత్యవసరమైన కేసులను సమీపములో ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునకు కానీ సామజిక ఆరోగ్య కేంద్రమునకు కానీ 108 వాహనము ద్వారా తరలించి సకాలములో సత్వర వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ టి వెంకటేశ్వర్లు వెంటే జిల్లా ఎఫ్‌డిపి ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రావణ్, కొత్తపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# భీమవరం జడ్పీ హైస్కూల్లో అంబేద్కర్ జయంతి

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 15)**

మండల పరిధిలోని భీమవరం జడ్పీ హైస్కూల్ నందు భారత రాజ్యాంగ నిర్మాత ఆధునిక భారత పితామహుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ప్రధానోపాధ్యాయులు బండి సుబ్బారావు ఆధ్వర్యంలో పాఠశాలలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమారావు రాంజీ అంబేద్కర్ జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముందుగా ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఉపాధ్యాయులు డాక్టర్ బాబాసాహెబ్ జీవిత విశేషాలను ఆయన దేశానికి అందించిన సేవలను కొనియాడారు. ప్రధానోపాధ్యాయులు బండి సుబ్బారావు మాట్లాడుతూ బాబాసాహెబ్ దుర్భరమైన సామాజిక ఆర్థిక పరిస్థితులను అధిగమించి ప్రపంచంలోనే ఎవరు చదవనన్ని చదువులు జ్ఞాన జ్యోతిగా వెలుగొందుతున్నారని, అందుకే 193 సభ్య దేశాలు ఉన్న ఐక్యరాజ్యసమితి అంబేద్కర్ జయంతి రోజైనా ఏప్రిల్ 14ను ఇంటర్నేషనల్ నాలెడ్జ్ డేగ ప్రకటించింది కాబట్టి విద్యార్థులందరూ బాబాసాహెబ్ స్ఫూర్తితో చదువుకొని ఈ దేశ అభివృద్ధిలో సమాజ అభివృద్ధిలో మీ వంతు పాత్ర నిర్వహించాలని విద్యార్థులను కోరారు. మేడికొండ భాస్కర్ గారు మాట్లాడుతూ బాబాసాహెబ్ తన మేధస్సు అనంత వినియోగించి డ్రాఫ్టింగ్ కమిటీలోని మిగతా సభ్యులు అందుబాటులో లేకున్నా అహోరాత్రులు శ్రమించి ప్రపంచంలోనే అత్యంత గొప్ప విశిష్టత కలిగిన రాజ్యాంగాన్ని భారత ప్రజలకు అందించారు. అంత గొప్ప రాజ్యాంగాన్ని అందించి ఈ దేశ అభివృద్ధికి తలమానికంగా నిలిచిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌కి ఈ భూమి మీద భారతదేశం ఉన్నంత కాలం భారత ప్రజలు ఆయనకు రుణపడి ఉంటారని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్, ప్రసాద్, హనుక్ అభిషేక్, మస్తాన్ వలి, హేమలత మేడం, చిట్టిబాబు, సబ్బరావు, సిబ్బంది హనుమంతరావు, బుజ్జియ్య పాల్గొనగా కార్యక్రమాన్ని మేడికొండ భాస్కర్ పర్యవేక్షించారు.



## అగ్ని ప్రమాదాలపై సిబ్బందికి అవగాహన





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 15)

అగ్నిమాపక వారోత్సవాలు- 2025 కార్యక్రమంలో భాగముగా ఈ నెల 15వ తేదీ ఏపీఆర్టీసీ బస్గ్యారేజ్ నందు పనిచేయు సిబ్బందికి ఆయిల్స్ వలన అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఏ విధముగా నివారించాలో డ్రిల్ ద్వారా అవగాహన కల్పించారు. బస్సుల యందు అగ్ని నిరోధక పరికరములు ఉంచుకోవాలని సూచించారు. బస్టాండ్ ఆవరణంలో ఉన్న ప్రయాణికులకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం నందు డిపో మేనేజర్ డి శ్రీనివాసులు, గ్యారేజ్ ఇంచార్జ్ ఎస్. విజయ, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం సి ఎం ఆర్ షాపింగ్ మాల్ నందు పనిచేయు సిబ్బందికి, కొనుగోలుదారులకు కరపత్రాలు పంచి అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. రైల్వే స్టేషన్లో పనిచేయు స్టేషన్ మాస్టర్కి, సిబ్బందికి, ప్రయాణికులకు అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన తెలియపరిచే కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విపత్తు స్పందన, అగ్నిమాపక అధికారి కె శ్రీకాంత్రెడ్డి, సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి వి శ్రీనివాసులరెడ్డి, ఒంగోలు అగ్నిమాపక కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా దీపావళి మందులు విక్రయిస్తే చర్యలు

### కనిగిరి డీఎస్పీ పి సాయి ఈశ్వర్ యశ్వంత్

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఏప్రిల్ 15)

ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు కనిగిరి డీఎస్పీ పి సాయి ఈశ్వర్ యశ్వంత్ పర్యవేక్షణలో కనిగిరి సబ్ డివిజన్ పరిధిలోని దీపావళి మందుల విక్రయ గోడౌన్స్, షాపులను మంగళవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ అనుమతులు లేకుండా పరిమితికి మించి ఫైర్ క్రాకెర్స్ నిల్వ చేసుకున్నా, విక్రయించినా అట్టి వారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడితే లైసెన్స్ హోల్డర్ మీద కేసు పెట్టి, షాప్ లైసెన్స్ రద్దు చేయిస్తామని ఆయన హెచ్చరించారు.









# అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికారాన్ని సాధించుకుందాం

## దరిమడుగులో ఘనంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుక

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్ఛార్జి, ఏప్రిల్ 15)

నవభారత రాజ్యాంగ నిర్మాత,న్యాయ కోవిదుడు, ఆర్థికవేత్త,ప్రపంచ జ్ఞానీ భారతదేశ దిక్సూచి,భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు దరిమడుగు గ్రామం నందు గ్రామస్తుల ఆహ్వానం మేరకు మాల మహానాడు ఐక్యవేదిక ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి నందం శేఖర్,బహుజన సైన్యం అధ్యక్షులు జనుమాల నాగయ్య,మాల మహానాడు నియోజకవర్గం ఇంచార్జి బిల్లా ఇజ్రాయల్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ కాటమాల రాహుల్,టూ టౌన్ ఎస్ఐ డాక్టర్ రాజమోహన్రావు,ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల బాబు హాజరై,అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ కాటమాల రాహుల్ మాట్లాడుతూ భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించి దేశ దిక్సూచిలా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిలిచారని కొనియాడారు. అంబేద్కర్ ప్రతి ఒక్కరి అభివృద్ధి కోసం, ప్రత్యేకంగా మహిళల అభ్యున్నతి కోసం రాజ్యాంగంలో అనేక హక్కులను పొందుపరిచారు అని తెలిపారు. బడుగు, బలహీన వర్గాల ఎదుర్కొంటున్న సమస్యలు అంటరానితనాన్ని రూపుమాపడానికి నిరంతరం పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. టూ టౌన్ ఎస్ఐ డాక్టర్ రాజమోహన్రావు మాట్లాడుతూ నిమ్న జాతులు అభివృద్ధి చెందాలంటే అది ఒక్క విద్యతోనే సాధ్యమవుతుందని తెలిపారు.ప్రతి ఒక్కరు కచ్చితంగా విద్యను అభ్యసించి సమాజంలో గౌరవ మర్యాదలు సంపాదించుకోవాలని కోరారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మన జీవితాలను బాగు చేయడానికి రాసిన రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరు చదివి అందులో పొందుపరిచిన హక్కులను తెలుసుకోవాలని తెలిపారు. మాలమహానాడు ఐక్యవేదిక ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి నందం శేఖర్ మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాలు ఐకమత్యంతోనే బహుజన రాజ్యాధికారం సాధ్యమవుతుందని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కలలు కన్నా బహుజన రాజ్యాధికారాన్ని సాధించుటకు ప్రతి ఒక్కరు కంకణం కట్టుకోవాలని తెలిపారు. చింతగుంట్ల బాబు మాట్లాడుతూ మతం ఉచ్చులో కాకుండా మనిషిని మనిషిగా చూడాలనే ఆయన నినాదాన్ని ముందుకు తీసుకుపోవాలని తెలిపారు.నేటి తరం యువత అంబేద్కర్ను ఆదర్శంగా తీసుకొని ఆయన చూపిన మార్గంలో నడవాలని కోరారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని సూచించారు. అనంతరం బహుజనులందరికీ ప్రేమ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టీచర్ ఎర్రయ్య,గద్దె కాశయ్య, ఓబినబోయిన రామాంజనేయులు, మంచే ఏలియా, నూతలపాటి రాజు, దార్ల రత్నకుమార్, కల్వకుంట్ల అబ్రహం, నారాయణ రావు, రామాంజనేయులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.









## నెల్లూరులోని శబరి శ్రీరామ క్షేత్రంలో అంగరంగ వైభవంగా శ్రీ రామనవమి బ్రహ్మోత్సవాలు


(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 15)

నెల్లూరు పట్టణంలోశ్రీరామ స్థూపం మైదానంలో శాస్త్రోక్తంగా సాగిన పార్వేట ఉత్సవం మంగళవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్రెడ్డి, వారి కుటుంబ సభ్యులు ఉభయ కర్తలగా వ్యవహరించారు. పార్వేట ఉత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శబరి శ్రీరామ క్షేత్రంలో సీతారామలక్ష్మణుడు, ఆంజనేయస్వామిని దర్శించుకోవడంతో పాటు మహాపూర్ణాహుతి సమర్పణలో పాలుపంచుకున్న సోమిరెడ్డి చంద్రమోహన్రెడ్డి. ప్రత్యేక పూజల అనంతరం సోమిరెడ్డిని ఆలయ మర్యాదలతో అర్చకులు సత్కరించారు.





## క్విస్ విద్యాసంస్థల అధినేత నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తికి పోస్ట్ డాక్టోరియల్ ఫెలోషిప్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 15)

విద్యారంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న క్విస్ విద్యాసంస్థల అధినేత నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి మరో ఘనత సాధించారు. అంతర్జాతీయ స్థాయి గుర్తింపు పొందారు. మలేషియా కౌలాలంపూర్ లోని టాప్ యూనివర్సిటీ అయిన యూసీఎస్ఐ విశ్వవిద్యాలయం నుంచి పోస్ట్ డాక్టోరియల్ ఫెలోషిప్ (పీడీఎఫ్) అందుకున్నారు. అంతర్జాతీయ పరిశోధన, నిర్వహణలో కంప్యూటర్ సైన్స్, డిజిటల్ ఇన్నోవేషన్ సహకారం అనేది ఒక ముఖ్యమైన మైలురాయి అనే అంశంపై కల్యాణ్ చక్రవర్తి రిసెర్చ్ చేసినందుకు గాను పీడీఎఫ్ అందించారు. కౌలాలంపూర్ లో ఏప్రిల్ 12న జరిగిన కార్యక్రమంలో యూనివర్సిటీ డిప్యూటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దాతుక్ టీఎస్ డాక్టర్ రోహన్ బింటీ యూసఫ్ కల్యాణ్ చక్రవర్తికి పీడీఎఫ్ సర్టిఫికెట్ అందజేశారు. ఉన్నత, సాంకేతిక విద్యను అందించడంలో కల్యాణ్ చక్రవర్తి చేస్తున్న కృషిని ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ డిజిటల్ ఇన్నోవేషన్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ రాయూన్, క్విస్ కళాశాల గవర్నింగ్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ జాఫర్ పాల్గొన్నారు. పీడీఎఫ్ అందుకుని అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న కల్యాణ్ చక్రవర్తికి క్విస్ విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ శ్రీ గాయత్రి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు, క్విస్ ఫార్మసీ ప్రిన్సిపల్ డాక్టర్ కిశోర్ బాబు, సిబ్బంది ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

## విప్లవమూర్తి, సత్యమూర్తి 13వ స్మారక కార్యక్రమం

## ఈ నెల 17న దళిత బహుజనులు జరపాలి

### దళిత నేత నీలం విజ్ఞప్తి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 15)

నీల్, లాల్ విప్లవ మూర్తి, పీపుల్స్ వార్ వ్యవస్థాపకుడు కేజీ సత్యమూర్తి స్మారక సభ ఈ నెల 17న దళిత బహుజనులు జరుపుకోవాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు విజ్ఞప్తి చేశారు. కుల పీడనకు వ్యతిరేకంగా అగ్రకుల అరాచకాలకు భూస్వామ్య పెట్టుబడిదారి దోపిడి విధానాలను నిరసిస్తూ దళితుడైన కేజీ సత్యమూర్తి పీపుల్స్ వార్ నక్సలైట్ పార్టీని స్థాపించిన వారిలో ఒకరన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో నుంచి ఈ దేశంలో వేళ్ళునుకున్న బూర్జువ ఫ్యూడల్ రాజకీయ నిరంకుశ విధానాలపై వర్గ పోరాటమే మార్గమని నమ్మి ఆచరించిన వాడు కేజీ సత్యమూర్తి అన్నారు. తన జీవితకాలమంతా విప్లవ పందాలోనే కొనసాగిన సత్యమూర్తి విప్లవ పార్టీలో కూడా కొనసాగుతున్న కుల వివక్షను వ్యతిరేకించాడన్నారు. 1985లో కారంచేడు దళితుల మారణకాండపై స్పందించి పీపుల్స్ వార్ పార్టీలో కొల్లంపై చర్చ పెట్టారన్నారు. కేజీ సత్యమూర్తి పెట్టిన చర్చ ఫలితమే దళిత ఉద్యమానికి ఛాంపియన్లుగా ప్రకటించుకోవడానికి కారంచేడులో అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు వియ్యంకుడైన దగ్గుబాటి.చెంచురామయ్యను పీపుల్స్ వార్ నక్సలైట్లు కాల్చి చంపారన్నారు. అంబేద్కర్ భావజాలంతో కారంచేడుతో ప్రారంభమైన దళిత ఉద్యమానకి అండగా నిలవవలసిన పీపుల్స్ వార్ అగ్రకుల నాయకత్వం దళిత ఉద్యమాన్ని హైజాక్ చేయాలనుకున్నారు. ఆ పరిస్థితుల్లో భారత దేశ సామాజిక పరిస్థితులు, కులాలు వర్గాలు అంబేద్కర్ పై నక్సలైట్ పార్టీలో చర్చి పెట్టిన సామాజిక విప్లవకారుడు సత్యమూర్తి అన్నారు. పీపుల్స్ వార్ స్థాపించిన దళితుడైన సత్యమూర్తి పీపుల్స్ వార్ధ పోరాట విధానాలతో విభేదించి దళిత జన స్రవంతిలో కలిచాడు అన్నారు. 1991లో ప్రకాశం జిల్లా తిమ్మసముద్రంలో కరణం బలరాం ఆధ్వర్యంలో దళితుల భూ పోరాటం ఘటనలో జరిపిన బాంబుల దాడి ఘటనలో దళిత నేత కత్తి పద్మారావు తో కలిసి కేజీ సత్యమూర్తి దళిత ప్రతిఘటన ఉద్యమాన్ని నాయకత్వం వహించారన్నారు. అలాగే చీమకుర్తిలో ముగ్గురు దళిత యువతుల హత్య జరిగిన ఉద్యమంలో కేజీ సత్యమూర్తి కీలకపాత్ర వహించారన్నారు. చిలకలూరిపేట బస్సు దహనం కేసులో ఉరిశిక్షబడ్డ చలపతి విజయవంతములకు ఉరిశిక్ష రద్దు చేయాలని ఉద్యమించి విజయం సాధించిన విప్లవ మూర్తి సత్యమూర్తి అని అన్నారు సత్యమూర్తి విప్లవకారుడుగానే కాకుండా రచయితగా కవిగా శివ సాగర్ పేరుతో సుప్రసిద్ధుడన్నారు. కావున ఈ నెల 17న ప్రతి గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహం వద్ద సత్యమూర్తి అలియాస్ శివసాగర్ స్మారక సభలు నిర్వహించాలని ఈ సందర్భంగా దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు పిలుపునిచ్చారు.



On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com